RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 12 || సంచిక : 274 || ఆదిలాబాద్ || ఆదివారం, మార్చి 23, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం...

**నియోజకవర్గాల పునర్విభజనపై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి గౌరవ స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు...**

హైదరాబాద్ :

పునర్విభజనపై మనం అభిప్రాయాలను పంచుకోవాలి.. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నా.. ఇక్కడ నా అభిప్రాయాలను మీతో పంచుకుంటున్నా... ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది.. బీజేపీ జనాభా జరిమానాల విధానాన్ని కొనసాగిస్తోంది.. 1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి.. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి.. జీడీపీ, తలసరి ఆదాయం, వేగంగా ఉద్యోగాల కల్పన, మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి.. దేశ ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులు ఇస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం... తమిళనాడు పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తుంటే... ఉత్తర ప్రదేశ్‌కు రూపాయికి రెండు రూపాయల 73 పైసలు వెనక్కి వెళుతున్నాయి...

బీహార్ రూపాయి చెల్లిస్తే 9 రూపాయల 22 పైసలు వెనక్కి తీసుకుంటుంటే కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41 పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో మధ్య ప్రదేశ్ రూపాయి పన్ను రూపంలో కేంద్రానికి ఇస్తే వెనక్కి రూ. 2.79 పైసలు వెళుతున్నాయి.. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు.. పన్ను చెల్లింపులు క్రమంగా తగ్గిస్తోంది.. చివరకు జాతీయ ఆరోగ్య మిషన్ కేటాయింపుల్లోనూ ఉత్తరాది రాష్ట్రాలకే 60 నుంచి 65 శాతం నిధులు దక్కుతున్నాయి.. మనది ఒకే దేశం.. మనం దానిని గౌరవిస్తాం.. కానీ ఈ పునర్విభజనను మనం అంగీకరించం.. ఎందుకంటే ఇది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపు.. మంచి ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలను ఈ ప్రక్రియ శిక్షిస్తోంది. ఈ అసమగ్రమైన పునర్విభజన ప్రక్రియ చేపట్టకుండా మనం బీజేపీని అడ్డుకోవాలి.. నా మొదటి పాయింట్... సీట్లు పెంచొద్దు.. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి... 1976లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అలానే పునర్విభజన చేపట్టింది. లేకుంటే రాష్ట్రాల మధ్య రాజకీయ తేడాలు (అసమతౌల్యాలు) వచ్చేవి 2001లో ప్రధానమంత్రి వాజ్‌పేయీ నేతృత్వంలోని ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియను అలానే ప్రారంభించింది. లోక్‌సభ సీట్లను అదే సంఖ్యలో ఉంచుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అదే విధంగా చేయగలరా? నా రెండో పాయింట్... జనాభా దామాషా ప్రాతిపదిక పునర్విభజను దక్షిణాది వ్యతిరేకిస్తోంది... బీజేపీ ప్రతిపాదిస్తున్న జనాభా దామాషా పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలైన మనం రాజకీయ గళం కోల్పోతాం. మనల్ని ఉత్తరాది ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించివేస్తుంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు దేశంపై ఆధిపత్యం చలాయిస్తాయని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు. ఏ పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదు. బీజేపీ అనుసరిస్తున్న ఈ విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నాయకులు ఏకం కావాలి... మూడో పాయింట్... ప్రొరేటా విధానాన్ని అంగీకరించలేం... ప్రొరేటా విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుంది.. ప్రొరేటా ప్రక్రియ కూడా రాజకీయ అంతరాలను పెంచుతుంది. ప్రొరేటా విధానాన్ని పాటిస్తే సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుంది.. ఒక్క సీటు కూడా తేడాను చూపుతుంది.. ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉంది. కాబట్టి ప్రొరేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుంది. మరి మనం అంగీకరించే ఆప్షన్లు ఏమిటంటే... నా సింపుల్ విశ్లేషణ ఏమంటే... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయీ విధానాన్ని పాటించడమే... మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎటువంటి మార్పు తీసుకురావద్దు సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి.. పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్ తీసుకొని చేయాలి.. రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా పునర్విభజన చేపట్టాలి రాష్ట్రాల్లోని నగరాలు, గ్రామాల్లోని జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలి..



తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి... ప్రతి రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.. లోక్ సభ స్థానాల పెంపును మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలి.. నేను తెలంగాణలోని మల్కాజిగిరి ఎంపీగా చేశాను.. అది ప్రపంచంలోనే అతి పెద్ద నియోజకవర్గం.. అక్కడ మొత్తం జనాభా 45 లక్షలైతే ఓటర్లు 32 లక్షలు.. కాబట్టి నేను ఈ సమస్యను పూర్తిగా అర్థం చేసుకోగలను.. పార్లమెంట్ దేశానికి విధానపరమైన శాసనాలను రూపొందిస్తుందే తప్ప ప్రజలకు అవసరమైన చిన్న చిన్న సమస్యలపై నిర్ణయాలు చేయదు. ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను స్థానిక సంస్థలు, రాష్ట్రాలు, శాసనసభ నియోజకవర్గాల పరిధిలోనే పరిష్కారమవుతాయి. నేను చేసే తుది డిమాండ్.. చూపించే పరిష్కారం... జనాభా నియంత్రణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలి... దేశ నిర్మాణంలో 1975 నుంచి 2025 వరకు 50 ఏళ్ల పాటు మనం అందించిన సేవలకు మనల్ని అభినందించాలి. మనకు వెనక్కి కొంత చెల్లించాలి.. జనాభా దామాషా ప్రాతిపదికన చేసే పునర్విభజన చేపట్టొద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి.. లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించి దేశంలోని ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశం ఇవ్వాలి..

మంచి ప్రగతి సాధించిన దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్లలో మంచి వాటా ఇవ్వడం ద్వారా ఇతర రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, సుపరిపాలనపై దృష్టి సారించేలా చేయాలి.. ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీ పునర్విభజన ప్రక్రియ చేపట్టాలనుకుంటే నా ప్రధాన డిమాండ్ ఇదే...

543 సీట్లు ఉన్న లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130.. ఇది మొత్తం సీట్లలో 24 శాతం.. పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో మాకు 33 శాతం సీట్లు ఇవ్వాలనేది దక్షిణాది రాష్ట్రాలుగా మా డిమాండ్

బీజేపీ 50 శాతం సీట్లను పెంచాలనుకుంటే అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్ సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం అంటే 272 సీట్లు ఇవ్వాలి...ఈ సీట్లను దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ఇప్పుడున్న ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు...

దేశంలో మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం తమ అభిమతం మేరకు పంచవచ్చు.. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ రాజకీయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు మన విభేదాలను విస్మరించి పునర్విభజనలో మన వాటా దక్కించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నా... పునర్విభజన ప్రక్రియపై మా రాష్ట్ర శాసనసభలో త్వరలోనే తీర్మానం ఆమోదిస్తాం... మేం మా రాష్ట్రంలో ఎలా చేస్తున్నామో మీ మీ రాష్ట్రాల్లోనూ అలానే చేయాలని సహచర ముఖ్యమంత్రులు, ఇతర నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా.. దక్షిణ భారతదేశ పౌరుల గళానని బలంగా, ఐక్యంగా మొత్తం భారత దేశానికి వినిపిద్దాం... పునర్విభజన ప్రక్రియపై తర్వాత సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తాను.. మన పోరాటాన్ని ఏవిధంగా ముందుకు తీసుకెళదామనే విషయాన్ని ఆ సమావేశంలో చర్చిద్దాం.... ఈ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ఒక భారీ బహిరంగ సభను నేను ఏర్పాటు చేస్తాను.. దక్షిణ భారతదేశానికి చెందిన అన్నతమ్ముళ్లు..

అక్కా చెల్లెళ్లంతా కలిసి వచ్చి.. మన హక్కుల రక్షణకు కలిసి రావాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా....




## వచ్చే నెలలో హైదరాబాద్‌లో పునర్విభజనపై రెండో సదస్సు

- పునర్విభజనతో నష్టపోయే రాష్ట్రాల హక్కుల రక్షణకు భారీ బహిరంగ సభ
- జాతీయ స్థాయిలో సమన్వయం..కార్యాచరణ అమలుకు ఢిల్లీలో కార్యాలయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు సదస్సులో ఆమోదం...

చెన్నై:

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలతో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల హక్కులను కాపాడుకునే క్రమంలో రెండో సదస్సుకు హైదరాబాద్‌లో వేదికకానుంది. పునర్విభజనకు సంబంధించి చెన్నైలో శనివారం నిర్వహించిన సదస్సు ఈ మేరకు తీర్మానించింది. సదస్సులో ప్రసంగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్విభజనతో నష్టపోనున్న రాష్ట్రాల ప్రజల అభిమతానికి అనుగుణంగా రెండో సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తామని, అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సదస్సులో పాల్గొన్నవారంతా మద్దతు తెలపడంతో పునర్విభజన సదస్సు, సభకు హైదరాబాద్ వేదికగా మారనుంది. పునర్విభజనపై దక్షిణాదితో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల గళాన్ని బలంగా వినిపించేందుకు ఆయా రాష్ట్రాల్లోని అన్ని పార్టీల ఎంపీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలోనే అన్ని రాజకీయ పరమైన నిర్ణయాలు జరుగుతాయని, ఈ నేపథ్యంలో అక్కడ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ..పరస్పరం సమన్వయం చేసుకుంటూ.. భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎంపీలతో కూడిన కమిటీ పని చేయాలని, ఇందుకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రులు, నాయకులు అంగీకరించడంతో ఢిల్లీలో ఆ కార్యాలయం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా రేవంత్ రెడ్డి.. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి చరిత్ర.. వర్తమాన పరిస్థితులతో పాటు జనాభా దామాషా, ప్రొరేట్ ప్రకారం పునర్విభజన జరిపితే దక్షిణాది రాష్ట్రాలు, పంజాబ్, ఒడిశా నష్టపోయే తీరును సీఎం రేవంత్ రెడ్డి వివరించడంతో సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ శ్రద్ధగా విన్నారు. నియోజకవర్గాల పునర్విభజన చేపట్టినా లోక్‌సభ సీట్లు పెంచకుండా శాసనసభ సీట్లు పెంచుకునే అవకాశం రాష్ట్రాలకు కల్పించాలని సీఎం సూచించడం ప్రతి ఒక్కరిని ఆకర్షించింది. మహిళలకు 33 శాతం సీట్లు, ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపుపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సూచనలు చాలా అర్ధవంతంగా ఉన్నాయని సదస్సులో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు.



## రాష్ట్ర వ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్ ఘనంగా నిర్వహించండి ....

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, మార్చి 22 :: దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం తెలంగాణ నుంచి ఉద్యమ పొలికేక

- బహుజనల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమ అవసరం
- జాతీయస్థాయి ఉద్యమంలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ముందుంటుంది
- పెంచిన రిజర్వేషన్లను కేంద్రం నుంచి ఆమోదం పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి
- కొమురవెల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- పంటలు ఎండుతుంటే సిగ్గులేకుండా చూస్తూ కూర్చుంటారా ?
- రైతులంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకింత నిర్లక్ష్యం ?
- ఉద్యమాలతో కాంగ్రెస్ కళ్లు తెరిపించాలి
- ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా ఎన్డీఎస్ఏ ఎక్కడా ?
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్రకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం



హైదరాబాద్ : హక్కుల కోసం తెలంగాణ నుంచే ఉద్యమ పొలికేక మొదలైందని, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం జరగబోయే ఉద్యమం కూడా తెలంగాణనుంచే మొదలవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఉందని, దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ మొదటి వరుసలో ఉంటాయని అని ప్రకటించారు. శనివారం నాడు సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ... "బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశాను. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలి. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలి. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బిల్లులను కేంద్రం ఆమోదించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి" అని కవిత పేర్కొన్నారు.దేశంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయని, ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని తెలిపారు.అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు%% ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరపున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించారని, కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు అని, తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్ కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.మరోవైపు, మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని, ఆ రెండు ప్రాజెక్టులు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా బ్యారేజీకి పర్రెపట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏ ను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా... ఎన్డీఎస్ఏ వాళు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు.కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పోలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షాలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్పా రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి రగల్ జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పోలాలకు నీళు వస్తాయని అన్నారు.

నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి అభినందనీయమన్నారు. "ఒకప్పుడు తలాపున పారేటీ గోదారి... మన బతుకులు ఎడాది అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గారు గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ గారు సద్వినియోగం చేశారు" అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు.కొమరవల్లిలో జరిగిన కార్యక్రమంలో జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివశంకర్, యుపిఎఫ్ నేతలు ఆలకుంట్ల హరి, గోపు సదనందు, కొట్టాల యాదగిరి,

గురిగి నరసింహ, ఎత్తరి మారయ్య, ఆర్వి మహేందర్, విజేందర్ సాగర్, ఏల్చల దత్తాత్రేయ, కీర్తలత గౌడ్, రాజమళ్ళ బాలకృష్ణ, హమాలీ శ్రీనివాస్, ఎమ్మెస్ నరహరి, కోల శ్రీనివాస్, డి నరేష్ కుమార్, అశోక్ కుమార్ యాదవ్, డి కుమారస్వామి,

ప్రవీణ్ వంజరా, భాస్కర్ యాదవ్, లోడంగి గోవర్ధన్ యాదవ్, లింగం, కందాల మధు సాల్వా చారి, వీరన్న , రామకోటి శాలివాహన, సంతోష్ కుమార్ వంజరి పాల్గొన్నారు

# సంపాదకీయం

## చమురు సంక్షోభం పొంచివున్నదా?

పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది. మనకు ఎఉక్కవగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మనదేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. గత సంవత్సరం జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెస్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే. అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది. 2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి. 2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది. భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ (బిఇఇ)ఈ నివేదికను రూపొందించింది.

2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది. ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్ష్యం. చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 20232024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ. స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది.

ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 202122 లో తగ్గాయి. భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నామంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం భారీగా పెరుగుతున్నట్టే భావించక తప్పదు. 2024 ఏప్రిల్ 1నాటికి ఏడాదికి 256.8 మిలియన్ టన్నుల చమురును రిఫైనింగ్ చేసే సామర్థ్యం భారత్‌కు ఉందని తేలింది. దీంతో ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా తరువాత నాలుగో రిఫైనర్‌గా భారత్ నిలుస్తోంది.

# యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28–1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, కరుడుకట్టిన ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమము లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్‌గా నేటికీ కొనియాడ బడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి “భక్తుడు” అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికిదిగిన భగత్‌సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్నచిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి “ఏం చేస్తున్నావ్ నాన్నా” అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ “తుపాకులు నాటుతున్నా” అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలాలజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపిం చారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది.అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్



జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితం గా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు.

ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. Warrant of Execution On Sentence Of Death అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయస్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయదేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్‌లను విడిచిపెట్టారు. విచారణలో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్, మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను

ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. భగత్ సింగ్ వీర మరణం వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యోద్యమము వైపుకు మరల్చింది.భగత్ సింగ్ మరణం భారత స్వాతంత్ర్యోద్యమ కొనసాగింపుకు సాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన ఉరి అనంతరం ఉత్తర భారతాన పలు ప్రాంతాల్లో బ్రిటీష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...


# నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వ విధానాలు

తను చెప్పిన మాటలకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం నడుచుకుంటోంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు స్వయంప్రతిపత్తి సంస్థలని, వాటి రోజువారీ పనిలో తాము జోక్యం చేసుకోబోమని ఇటీవల ప్రధాని చెప్పారు. మరోపక్క కేంద్ర ఆర్థిక శాఖ తాను ఆమోదించిన బ్యాంకు యాజమాన్య, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందాలను తానే బేఖాతరు చేస్తోంది. వేతనాలు, అలవెన్సులు, ఇతర సౌకర్యాలకు అదనంగా బ్యాంకులకు వచ్చే లాభాలను బట్టి అందరికీ ప్రోత్సాహకాలు ఇవ్వాలనేది ఒప్పందం. దీనికి విరుద్ధంగా కేవలం 3 శాతంగా ఉండే పైస్థాయి అధికారులకు మాత్రమే ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆర్థికశాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రభుత్వ రంగం బ్యాంకుల్లో సిబ్బంది తగ్గిపోయి పని చేస్తున్న ఉద్యోగులపై ఆ భారం పడుతోంది. ఉద్యోగులు పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఖాతాదారుల సేవలపై దుష్ప్రభావం పడుతోంది. బ్యాంకుల విలీనాలు, శాఖల మూసివేత పర్యవసానంగా సిబ్బంది సంఖ్య తగ్గడమేగాక ఒత్తిడిని తట్టుకోలేక ఉద్యోగాలను వదిలిపెట్టిపోయే వారి సంఖ్య కూడా పెరిగింది. 2012–13లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 8,01,659 కాగా 2023–24 నాటికి అది 7,46,679కి తగ్గిపోయింది. అంటే 54,980 మంది ఉద్యోగులు తగ్గారు. బ్యాంకులు నిర్వహించే వ్యాపార లావాదేవీల మొత్తం మాత్రం ఇదే కాలంలో రూ.102 లక్షల కోట్ల నుండి రూ.224 లక్షల కోట్లకు పెరిగింది. ఒక్కో ఉద్యోగి టర్నోవర్ రూ.12 కోట్ల నుండి రెండున్నర రెట్లు పెరిగి రూ.30 కోట్లకు చేరింది. మరోపక్క బ్యాంకుల్లో ఉద్యోగాలకోసం లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. పెరుగుతున్న వ్యాపారానికి తగిన విధంగా సిబ్బంది నియామకాలు జరగడం లేదు. మరోపక్క ప్రైవేటు బ్యాంకుల్లో 2012–13లో 2,69,941 మంది ఉద్యోగులు ఉండగా వారి సంఖ్య 2023–24లో 8,46,530కి పెరిగింది. ప్రైవేటు రంగంలో ప్రతీ ఉద్యోగి టర్నోవరు రూ.11 కోట్ల నుండి రూ.16 కోట్లకు మాత్రమే పెరిగింది. ప్రైవేటు రంగ బ్యాంకులతో పోల్చుకుంటే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది సంఖ్య గణనీయంగా పెరగాల్సి వుండగా దానికి బదులు తగ్గిపోయింది! మామూలు వ్యాపారానికి తోడుగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన వంటి అనేక పథకాలను ప్రభుత్వ రంగ బ్యాంకులు నిర్వహిస్తున్నాయి. ప్రైవేటు రంగ బ్యాంకులకు ఈ పని ఉండదు. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023–24లో అత్యధికంగా నికర లాభం ఒక లక్షా 41 వేల కోట్లు ఆర్జించాయి. 2024–25 అర్ధ సంవత్సరంలోనే రూ.85,520 కోట్ల నికర లాభం ఆర్జించాయి. మోడీ ప్రభుత్వానికి బ్యాంకుల లాభాలలో తన వంతు వాటాగా డివిడెండ్‌ను కాజేయడం మీద ఉన్న శ్రద్ధ వ్యాపారానికి తగినంత సిబ్బందిని నియమించడంలో కాని, ఖాతాదారుల సేవలను మెరుగుపరచడంలో కాని లేదు. కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పర్మనెంట్ పనులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో చేయిస్తున్నారు. కొన్ని కీలకమైన పనుల్లో కూడా వీరిని నియమించడం బ్యాంకుల రక్షణకు ప్రమాదమే కాక, వీరి ఉద్యోగాలకు రక్షణ లేనందున వారి పనిలో నాణ్యత కూడా తగ్గుతుంది. వీరందరినీ పర్మనెంట్ చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఇతర కార్మిక, ఉద్యోగ వర్గాల మాదిరిగానే బ్యాంక్ ఉద్యోగులు కూడా పెన్షన్ సంస్కరణల దుష్ఫలితాలను ఎదుర్కొంటున్నారు. 2010 ఏప్రిల్ ఒకటవ తేదీ, ఆ తర్వాత చేరిన ఉద్యోగులకు, అధికారులకు 1995, 1996 పెన్షన్ విధానాన్ని వర్తింపజేయడం లేదు. వీరికి నిర్ధారణగా ఇంత పెన్షన్ వస్తుందని లేదు. కొత్త పెన్షన్ స్కీమును అమలు చేస్తున్నారు. పెన్షన్ లేదా ఆదాయం కోసం చెల్లింపులు చేయడం మినహా ఇంత పెన్షన్ లేదా ఆదాయం వస్తుందన్న గ్యారంటీ లేదు. వీరికి 1995, 1996 పెన్షన్ రెగ్యులేషన్లను వర్తింపజేయాలి. 1995, 1996 పెన్షన్ రెగ్యులేషన్లు అమలవుతున్న బ్యాంకు ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెన్షన్ అప్‌డేషన్ లేదు. తాజాగా జరిగిన ఒప్పందం వరకూ పెన్షన్‌ను అప్‌డేట్ చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్ వర్తించే ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటీని రూ. 25 లక్షల వరకు పెంచి పూర్తిగా ఆదాయ పన్ను నుండి మినహాయించింది. బ్యాంకు ఉద్యోగులకు, ఇతరులకు కూడా గ్రాట్యుటీ చెల్లింపు (సవరణ) చట్టం–2018ని వర్తింపజేసి గ్రాట్యుటీని రూ.25 లక్షలకు పెంచి, పూర్తి మొత్తాన్ని ఆదాయ పన్ను నుంచి మినహాయించాలి. కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులపైన, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులపైన సామర్థ్యం పేరుతో పదే పదే దాడి చేస్తోంది. ముందస్తుగా పదవీ విరమణ చేయించే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి వంతు ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులది. 55, 57, 58 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న అందరు ఉద్యోగుల, అధికారుల సామర్థ్యాన్ని ప్రతీ నెలా పరీక్షించి తమకు నివేదికలు పంపాలని 2024 సెప్టెంబర్ 26న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అన్ని బ్యాంకులకు ఆదేశాలు పంపింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అంకిత భావంతో పని చేస్తున్న ఉద్యోగుల, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తుంది. ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతుంది. ఒప్పందాల ద్వారా పని కోసం నిర్దేశించిన నిబంధనలు ఉండగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ప్రభుత్వ రంగ బ్యాంకుల స్వయంప్రతిపత్తికి హానికరంగా మారుతుంది. ఆ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలి. అమలులో ఉన్న బ్యాంక్ చట్టాల ప్రకారం, ఉద్యోగుల నుండి ఒకరిని, అధికారుల నుండి ఒకరిని ప్రభుత్వ రంగ బ్యాంకుల బోర్డులలో డైరెక్టర్లుగా నియమించాలి. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం యూనియన్లు పంపిన ప్యానెళ్ల నుండి డైరెక్టర్ల నియామకాలు చేయడం లేదు. చట్టాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వమే ఉల్లంఘిస్తోంది. ఒక్క ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచే కాకుండా ప్రతీ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లో ప్రభుత్వ వాటాను మైనారిటీ స్థాయికి దిగజార్చేందుకు మోడీ ప్రభుత్వం ఒక్కొక్కటిగా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా బ్యాంకులను విలీనం చేసి ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్యను 12కు తగ్గించింది. బ్యాంకింగ్ వంటి వ్యూహాత్మక రంగాలలో కూడా ప్రభుత్వ రంగంలో ఒక్క బ్యాంక్‌ను మాత్రమే ఉంచి తక్కిన బ్యాంకులన్నింటినీ ప్రైవేటీకరించడం మోడీ ప్రభుత్వ విధానం. ఆ ఒక్క బ్యాంకులో కూడా ప్రభుత్వానికి మైనారిటీ వాటాయే ఉంటుంది. ఈ విధానంలో భాగంగానే ప్రభుత్వ రంగ బ్యాంకులను బలహీనపరిచే ప్రయత్నం చేస్తోంది. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు నిర్దేశిత కాలానికి మాత్రమే (ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్) ఉద్యోగులను నియమిస్తున్నాయి. బ్యాంక్ ఉద్యోగుల మాదిరిగానే ఇతర రంగాలలోని ఉద్యోగులు, కార్మికులు కూడా అవే సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఖాళీల భర్తీ, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకపోవడం, కొత్త పెన్షన్ స్కీమునే రద్దు చేయకుండా కొనసాగించడం, ప్రైవేటీకరణ ప్రయత్నాలు, ముందస్తుగా పదవీ విరమణ చేయించే ప్రయత్నాలు ముమ్మరం చేయడం, ఒప్పందాలను, చట్టాలను ప్రభుత్వమే ఉల్లంఘించడం తదితర సమస్యల పరిష్కారం కోసం ఇతర రంగాలలోని ఉద్యోగులు కూడా పోరాటాలలోకి వస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆ ప్లాంట్ రక్షణ కోసం, ఉద్యోగుల తొలగింపును ఆపడం కోసం, సుదీర్ఘ కాలంగా పోరాటంలో ఉన్నారు. విద్యుత్ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆ రంగ ఉద్యోగులు, ఇంజనీర్లు జాతీయ స్థాయిలో జూన్ 26న సమ్మె చేయాలని వారి సంఘాల సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు, ఐక్యంగా సమ్మె చేయడం తక్కిన రంగాలకు ఆదర్శప్రాయం. వివిధ రంగాలలో జరుగుతున్న పోరాటాలు మొత్తం అందరి ఐక్య పోరాటాలకు దారి తీయాలి. లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ కార్మిక ఉద్యోగ సంఘాల సమ్మె మే 20న జాతీయ స్థాయిలో జరగనుంది. అలాంటి పోరాటాలలో కూడా బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు భాగస్వాములు కావాలి.

# మానవ సేవలో శాస్త్ర సాంకేతిక పాత్ర

నేడు ప్రపంచవ్యాప్తంగా 75వ ‘ప్రపంచ వాతావరణ శాస్త్ర సంస్థ’ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ 2025 ఏడాదిని “ముందస్తు హెచ్చరికల వాతావరణశాస్త్ర సాంకేతికతలో గ్యాప్‌లను తగ్గించడం” అనే ఇతివృత్తం తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నాయి. తీవ్రమైన ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ముందస్తు తెలుసుకోవడం వల్ల జరగనున్న ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గించడానికి మానవాళికి సరైన సమయం దొరకడం, నష్ట నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతూ వస్తున్నది. వాతావరణ హెచ్చరికల రంగంలో వస్తున్న నూతన విప్లవాత్మక మార్పులను స్వాగతిస్తూ, మరింత ముందంజ వేయడానికి ప్రతి ఏట 23 మార్చిన “ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం” లేదా “వరల్డ్ మెటీరియొలాజికల్ డే” నిర్వహించడం ఆనవాయితీగా మారింది. హరికేన్లు, అకాల వర్షాలు, కరువుకాటకాలు, మండుటెండలు, తుఫాన్లు, తీవ్రమైన గాలుల లాంటి వాతావరణ ప్రతికూల పరిస్థితులను ముందుగానే ఖచ్చితమైన అంచనాలతో పసిగట్టడంతో పాటు ఆయా ప్రాంతాల ప్రభుత్వాలు, ప్రజలను ముందస్తు హెచ్చరించడం నిరంతరం కొనసాగడానికి నవ్య వాతావరణ శాస్త్ర సాంకేతికతలు, ఏఐ టెక్నాలజీలను వినియోగించడం నేటి మానవాళికి వరంగా మారింది. గతంలో రేడియో లేదా ప్రభుత్వ యంత్రాంగాల ద్వారా వాతావరణ ప్రతికూలాల హెచ్చరికలు జరుగుతూ ఉండేవి. నేటి డిజిటల్ యుగంలో క్షణాల్లో హెచ్చరికల వార్తలు ప్రజల ముంగిట్లో ప్రత్యక్షం కావడంతో నష్ట నివారణ విజయవంతంగా జరుగుతున్నది. 2025 ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం ఇతివృత్తంగా “అన్ని కాలాలకు, అన్ని వర్గాల ప్రజలకు కొలతలు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. ‘మీటర్ కన్వెన్షన్’ ఏర్పడి నేడు 150వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ఈ ఇతివృత్తం అధిక ప్రాధాన్యతను సంచరించుకున్నది. నేడు పర్యావరణ కాలుష్యం కోరలు చాస్తున్న వేళ అకాల వర్ష వడగళ్లు, తీవ్రమైన రువుకాటకాలు, ఆకస్మిక పెను తుఫాన్లు మంచు వర్షాలు, అడవుల్లో కార్చిచ్చులు, అపరిమిత ఉష్ణోగ్రతలు లాంటి వాతావరణ మార్పులను ముందుగానే పసిగట్టి ప్రజలను చైతన్య పరచడం జరుగుతోంది. ప్రజల ప్రాణాలు కాపాడడం, జీవనోపాధులను పరిరక్షించడం, పౌరసమాజాన్ని అన్ని వేళ్ల జాగరూకతతో ఉంచడం, అత్యవసర సేవలను సిద్ధం చేయడం, విపత్తు నివారణ విభాగాలను సర్వ వేళల్లో సిద్ధంగా ఉంచడంలో ముందస్తు వాతావరణ హెచ్చరికలు తోడ్పడుతున్నాయి. నేటి ప్రపంచ దేశాల్లో దాదాపు 108 దేశాలు ఆధునిక వాతావరణ శాస్త్ర సాంకేతికతలను వినియోగిస్తున్నప్పటికీ అల్పాదాయ దేశాల్లో నేటికీ పరిస్థితులు భిన్నంగానే ఉన్నాయి. గత కొన్ని ఏళ్లలో దాదాపు 39 శాతం వరకు ముందస్తు హెచ్చరికల వ్యవస్థల్లో అభివృద్ధి సాఘధించడం గమనార్హం. నేటి విపరీత పరిస్థితుల్లో వాతావరణ ప్రతికూల మార్పులు, తీవ్రమైన వాతావరణ ప్రతిచర్యలకు సమాధానంగా ప్రపంచ దేశాలు ప్రభుత్వాలు, వాతావరణ శాస్త్ర అత్యాధునిక పరిశోధనా సంస్థలు, వాతావరణ శాస్త్ర విభాగాలను పదును పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలుసుకోవాలి. వాతావరణ ప్రతికూల మార్పుల వెనుక దాగి ఉన్న కారణాలతో పాటు వాటిని ప్రతిఘటించడం, ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండడం, కనిష్ట నష్టాలను నమోదు చేసుకోవడం లాంటి అంశాలకు అవగాహన పర్చుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. వాతావరణ విధ్వంసాలను అరికట్టడానికి కార్బన్ ఉద్గారకాలను తగ్గించడం, మొక్కలు నాటడం, పర్యావరణ హిత పాలసీల అమలు, పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలు, అవగాహనలు కొనసాగుతూనే ఉండాలి. ప్రభుత్వ వాతావరణ శాస్త్ర విభాగం ద్వారా వాతావరణ హెచ్చరికలు, తుఫాన్ల ముందస్తు అంచనాలు, విపత్తు నివారణ వ్యవస్థల నిర్వహణలు, భూకంపాల తీవ్రత హెచ్చరికలు, పరిశోధనల్లో ముందడుగులు, సమాచార గణాంకాల విశ్లేషణలు, సముద్ర వైమానిక తోడ్పాట్లు, ప్రజా చైతన్యాలు నిరంతరం జరిగితేనే ప్రపంచ మానవాళి సురక్ష జరుగుతుందని తెలుసుకుందాం.

# వాతావరణ మార్పుల గురించి ప్రజలకు అవగాహన అవసరం




ప్రతి సంవత్సరం మార్చి 23వ తేదీన ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడానికి ముఖ్య ఉద్దేశం... వాతావరణ శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను తెలియజేయడం, వాతావరణ మార్పుల ప్రభావం గురించి ప్రజల్లో అవగాహన పెంచడం. 1950 మార్చి 23న ప్రపంచ వాతావరణ సంస్థ స్థాపించ బడింది. ఈ సంస్థ స్థాపన దినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ తేదీన ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభమైంది. 1951లో ఈ సంస్థ ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సంస్థగా గుర్తింపు పొందింది. ఈ దినోత్సవం ద్వారా వాతావరణ పరిస్థితులు, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు వంటి అంశాలపై ప్రజలకు చైతన్యం కలిగించడమే ముఖ్య ఉద్దేశం. సమాజం భద్రత, ప్రజల శ్రేయస్సు కోసం వాతావరణ శాఖలు అందిస్తున్న సేవలను గుర్తు చేస్తుంది. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవానికి ఒక ప్రత్యేక థీమ్‌ను ప్రకటిస్తుంది. ఈ థీమ్ ఆధారంగా...వాతావరణ అవగాహన కార్యక్రమాలు, శాస్త్రీయ సమావేశాలు, విద్యార్థులకు పోటీలు, ప్రచార ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ థీమ్‌లు వాతావరణ మార్పులు, ప్రకృతి విపత్తుల నివారణ, శాస్త్రీయ పరిజ్ఞాన ప్రాముఖ్యత వంటి అంశాలపై దృష్టి పెడతాయి. వాతావరణ నిపుణులు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. వాతావరణ శాస్త్రంలో విశేష కృషి చేసిన శాస్త్రవేత్తలకు అంతర్జాతీయ వాతావరణ బహుమతులు, విల్లో వైసెల్ అవార్డు, నార్బర్ట్ గెర్బియర్–మమ్ అవార్డు వంటి పురస్కారాలు అందజేస్తారు. కొన్నిసార్లు ప్రత్యేక తపాలా బిళ్ళలు, స్టాంపులు విడుదల చేస్తారు. వాతావరణ శాస్త్రం అన్ని రంగాలకు అనుసంధానమై ఉంది. వ్యవసాయం: వాతావరణ సమాచారం ఆధారంగా రైతులు పంటల సాగు చేస్తారు. రవాణా: విమానయాన, నౌకాశ్రయాలు, రైలు మార్గాలు వాతావరణ సమాచారంపై ఆధారపడి ఉంటాయి. విపత్తు నిర్వహణ: తుఫానులు, వరదలు, ఉష్ణప్రవాహాల వంటి విపత్తులపైనా ముందస్తు హెచ్చరికలు వాతావరణ శాస్త్రమే ఇస్తుంది. ఆరోగ్యం: వాతావరణ మార్పులు ప్రజల ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతాయి. నీటి వనరుల నిర్వహణ: వర్షపాతం లెక్కలు, నీటి నిల్వలపై పరిశోధనలు వాతావరణ శాఖ చేయ గలుగుతుంది. ఈ దినోత్సవం ప్రకృతిని కాపాడాలన్న బాధ్యతను గుర్తు చేస్తుంది. వాతావరణాన్ని పరిరక్షించటం అంటే భవిష్యత్తు తరాల భద్రతను నిర్ధారించటం. మనం చేయగల చిన్న చర్యలు కూడా ప్రకృతిపై...వృక్షారోపణ, నీటి సంరక్షణ, పునర్వినియోగ సామగ్రి వినియోగం మొదలైన వాటిపై మంచి ప్రభావం చూపగలవు.

# విద్యాధరి ఉన్నత పాఠశాలలో ఇఫ్తార్ విందు..!

## – ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రిన్సిపాల్




హనుమకొండ, మార్చి 22(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ నగరంలోని గోపాల్ పూర్ ప్రాంతంలోని విద్యాధరి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముందస్తుగా ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది అని పాఠశాల కరస్పాండెంట్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వైవి అపర్ణ మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా సర్వ మతాల సమ్మేళనాన్ని చాటి చెప్పుట లో విద్యాలయాలు ముందంజలో ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పిల్లలకు విద్యతోపాటు మన దేశంలో అన్ని మతాల వారు జరుపుకునే పండుగలను నిర్వహించి వాటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శనివారం రోజు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం టీచర్లు అనీష్, షబానా, గౌసియా, మెహరున్నీసా లతోపాటు కళా ప్రభ, సింధుజబీ శ్రీలత, భావన టీచర్లు పాల్గొన్నారు అని విద్యాధరి యాజమాన్యం వైవి అపర్ణ వెంకటేశ్వర్ రావు అన్నారు.

# గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

## పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



రామగుండం మార్చి22(వుదయం ప్రతినిధి): రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. నాగరాజు హెచ్ సి.444 గారు గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,84,762/– రూపాయల చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు తన కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ గారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ గారు అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్ , సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు

# రక్తం కొరత తీవ్రంగా ఉన్నది – స్వచ్ఛందంగా రక్తదానం చేద్దాం

## లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి22వుదయం (ప్రతినిధి): నేడు రోగులకు రక్తం కొరత తీవ్రంగా ఉందని, యువత రక్తదాన యజ్ఞంలో ముందుకు రావాలని, రక్తదానం చేసిన ప్రతి సారి ఒకరి ప్రాణాలు కాపాడినవారం అవుతామని విశ్రాంత ప్రిన్సిపల్ లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు

వాగేశ్వరీ డిగ్రీ పిజీ కాలేజీలో కళాశాల ఎన్ఎస్ఎస్, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సంయుక్తంగా షహీదీ దినస్ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభించి మాట్లాడుతూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు త్రయం స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కి ప్రాణాలు అర్పించారని, ఆ ముగ్గురి 94వ వర్ధంతి సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేయడం హర్షదాయకమని అన్నారు. నేటి యువత ఏడాదికి కనీసం 2 లేదా 3 సార్లు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ బి వి ఆర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని రెండు ఎన్ఎస్ఎస్ విభాగాలు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, ఇలాంటి శిబిరాలు ఏడాదికి మూడు సార్లు నిర్వహించాలని కోరారు. నేషనల్ యూత్ ప్రాజెక్టు రాష్ట్ర బాధ్యులు యాదవ రాజు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌లు రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు బాధ్యులు కేశవ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా ఎం ఎల్ ఎన్ రెడ్డి, నాగేశ్వరా కళాశాలల ప్రిన్సిపల్స్ సతీష్, వెంకట్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చైతన్య, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొని 24 మంది రక్తదానం చేసారు. అమర్ వీరులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు చిత్రపటాలకు అతిథులు పూల మాల వేసారు. కార్యక్రమ అనంతరం రక్తదాతలకు రెడ్ క్రాస్ బాధ్యులు సర్టిఫికెట్లు అందజేశారు.

# ప్రజా పాలన పేరుతో పోలీస్ పాలన నడిపిస్తున్నారా.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

## బిఆర్ టియు మండల అధ్యక్షుడు అల్లావుద్దీన్.



ఖానాపురం మార్చి 22 వుదయం ప్రతినిధి.కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా పాలన పేరుతో పోలీసులతో ఎక్కడికక్కడ వివిధ కార్మిక సంఘాల నాయకులను అరెస్టులు చేయించి పాలన నడిపిస్తున్నారని బిఆర్ టియు మండల అధ్యక్షుడు షేక్ అల్లావుద్దీన్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులకు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాని విజయవంతం చేయాలని పిలుపునివ్వడంతో ప్రభుత్వం ఉలికీపడి వివిధ కార్మిక సంఘాల మండల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేది పోయి కార్మికుల నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయిన వివిధ కార్మిక సంఘాల నాయకులు బానోత్ వీరు, తునం నాగరాజు, బానోతు నాగరాజు, మాడ అశోక్ తదితర నాయకులు అరెస్టు అయ్యారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

## గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహనాయక్.



ఖానాపురం మార్చి22 వుదయం ప్రతినిధి.మండలంలోని కొత్తూరు గ్రామంలోని ఇటీవలే అనారోగ్యానికి గురై కోలుకున్న వ్యక్తులు శీలం బిక్షపతి 27వేల 500 రూపాయలు, బోడ విజేందర్ 24 వేల రూపాయల విలువ గల చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహనాయక్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 51వేల 500 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి రాజ్ కుమార్, ఆరే సంపత్ కుమార్, నాంచారి కుమారస్వామి, సాంబయ్య, అయిలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజి మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు నో కలిసిన జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి జిల్లా / జహీరాబాద్ మార్చి22(వుదయం ప్రతినిధి): మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీశ్ రావు పైలి కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని నిన్న తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఈ రోజు అసెంబ్లీ లోని బిఆర్ఎస్ ఎల్పి కార్యాలయంలో లిహరీష్ రావు ని ,మరియు మాజీ మంత్రి వర్యులు బాల్కొండ శాసన సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మానిక్ రావు తోలి కలిసి మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసిన లిజహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు , మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , యువ నాయకులు మిథున్ రాజ్ .అనంతరం అసెంబ్లీ లోని విజిటర్ గ్యాలరీలో కూర్చొని హరీష్ రావు ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారుమాజి మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు గౌరవ నీయులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని కలిసిన జహీరాబాద్ నియోజకవర్గ

బిఆర్ఎస్ నాయకులు లిమాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీశ్ రావు పైలి కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని నిన్న తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఈ రోజు అసెంబ్లీ లోని బిఆర్ఎస్ ఎల్పి కార్యాలయంలో లిహరీష్ రావు ని ,మరియు మాజీ మంత్రి వర్యులు బాల్కొండ శాసన సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ని జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మానిక్ రావు తోలి కలిసి మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసిన లిజహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు , మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , యువ నాయకులు మిథున్ రాజ్ గార్లు .అనంతరం అసెంబ్లీ లోని విజిటర్ గ్యాలరీలో కూర్చొని హరీష్ రావు ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ. చంద్రశేఖర్




సంగారెడ్డి జిల్లా ( మార్చ్ 22) వుదయం దినపత్రిక బీ జహీరాబాద్ పట్టణంలోని 3 వ వార్డ్ లో రంజాన్ మాసం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హాజీ ఖురెషీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు డా :ఏ. చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం. నర్సిములు , ఖాజా మియా గారు, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ గారు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ రోజు నిర్వహించే పరీక్షకు ఆరోజు పరీక్ష ప్రశ్నపత్రాలను పరిశీలించి తరలింపు ప్రక్రియను చేపట్టండి

## – డీఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ మార్చి 22(వుదయం ప్రతినిధి)జిల్లాలో పదో తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతున్నాయని, రెండోవ రోజు, శనివారం సేకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష 60 కేంద్రాల్లో సాఫీగా జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.నేటి హిందీ పరీక్షకు 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని,24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 99.77 హాజరు శాతం నమోదైనట్లు డీఈఓ తెలిపారు.పరీక్షల నిర్వాహణలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఉదయం 8 గంటలకు సీయస్,డివోలతో వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ..

..పరీక్షల విధి నిర్వాహణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియ అత్యంత కీలకమని, ఏ రోజు పరీక్ష ఆరోజు నిర్వహించే ప్రశ్నపత్రాలనే తరలించాలని, ప్రశ్నపత్రాల తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్ లను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని మాత్రమే తరలింపు ప్రక్రియను నిర్వహించాలని డిఇఓ సూచించారు.విద్యార్థులకు ఎలాంటి ఆసౌకర్యాలకు గురి చేయకుండా సబ్జెక్టుల వారిగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని డిఇఓ సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకీ సేల్ ఫోన్ తీసుకుని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.నేటి పరీక్షలను అత్యంత పారదర్శకంగా సజావుగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 33 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి చూసి రాతల కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ సెక్షన్ క్లర్క్ సాయి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం.

## 222 మంది విద్యార్థులకు గాను 221 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు ఒకరు ఆప్సెంట్.

## మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి.



ఖానాపురం మార్చి 22 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట శివారు ఆదర్శ పాఠశాలలోని 10వ తరగతి పరీక్షా సెంటర్లోని పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రెండవ రోజు జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల సెంటర్లోని 222 మంది విద్యార్థులకు గాను 221 మంది విద్యార్థులు రెండవ రోజు పరీక్షకు హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాసినట్లు ఎంఈఓ తెలుపుతూ హ్యాండ్ క్యాప్ విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదని ఆ విద్యార్థి తిరిగి పరీక్ష రాసే అవకాశం ఉంటుందని తెలుపుతూ పరీక్ష సెంటర్ వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

# శ్రీ వేద స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం..




పరకాల మార్చి 22 (వుదయం ప్రతినిధి: హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకొడపాక లోని శ్రీ వేద పాఠశాలలో శనివారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో విలువలతో కూడుకొని ఉన్నదని, ఉన్నత మైనదని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా కొయ్యడ శివ, డీఈవోగా అయాన్, డిప్యూటీ డిఈఓ గా హర్షిని, ఎంఈఓగా హారిణి, ఉపాధ్యాయులుగా శ్రీ సాక్షిత్, కార్తీక్, హిమశ్రీ, మేఘన, హార్దిక్ కుమార్, అవంతిక, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి పాల్గొన్నారు.

# తుంగబంధం కాలువ జీరో కట్టు వద్ద కొత్తూరు రైతులు మట్టి బస్తాలు.



ఖానాపురం మార్చి 22 వుదయం ప్రతినిధి. తుంగబంధం కాలువ జీరో కట్టు వద్ద కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు పాకాల సరస్సు నీటి పాకాల వాగులో పడే విధంగా జీరో కట్టు వద్ద ఉన్న బస్తాలను తొలగించడంతో తుంగబంధం కాల్వ నుండి పంట పొలాలకు నీరు పోకుండా పాకాల వాగులో పడేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు చేయడంతో తుంగబంధం కాలువ చివరి ఆయకట్టు రైతులకు నీరు కాలవ నుండి రాకపోవడంతో రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాల రైతుల పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉండడంతో రైతులు గమనించి కాలువ వెంబడి వెళ్ళగా జీరో కట్టు వద్ద సెటరులకు అడ్డంగా వేసిన బస్తాలను గుర్తు తెలియని వ్యక్తి తీసివేయడంతో తుంగబంధం నీరు పాకాల వాగులోకి వెళ్లడంతో కాలువలోకి నీరు రావట్లేదు అని గమనించిన కొత్తూరు రైతులు కోరే రాములు, స్వామి, సుధాకర్, కుమారీ, రవి, ప్రభాకర్, యాకయ్య, రాజు తదితర రైతులు వెంటనే ప్లాస్టిక్ సంచులలో మట్టిని నింపి పాకాల వాగులోకి నీరు వెళ్లకుండా జీరో కట్టు వద్ద మట్టి బస్తాలను వేసి నీటిని కాలువ ద్వారా చివరియకట్టు పంట పొలాలకు వెళ్ళే విధంగా చేసినట్లు రైతులకు తెలిపారు. అలాగే పాకాల వాగులోకి కాలువ నీటిని వెళ్లే విధంగా చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను రైతులు కోరారు.

# ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ గోడిశెల జితేంద్ర గోడ్



మానకొండూరు, మార్చి22(వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్లా జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో శనివారం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కర్రావుల ఎల్లయ్య అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ పరామర్శించారు. 25కిలోల బియ్యం, 5లీటర్ల నూనెను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్, గన్నేరపు లచ్చయ్య, చిట్యాల సంజీత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 కు జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయండి

**– సంబంధిత శాఖల అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాలు**



హనుమకొండ, మార్చి 22(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మెన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టీకాలతో రేబీస్ ను పూర్తిగా నివారించు కోవచ్చు

**కుక్క కాటుకు నాటు వైద్యం చేసుకోరాదు**

**జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్ లక్ష్మి**




నాగర్ కర్నూల్ మార్చి 22(వుదయం ప్రతినిధి) టీకాలతో రేబిస్ ను పూర్తిగా నివారించుకోవచ్చు అని, కుక్క కాటుకు నాటువైద్యం చేసుకోరాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కేవీ స్వరాజ్ లక్ష్మి అన్నారుశనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి గారి ఆధ్వర్యంలో జాతీయ రేబిస్ నియంత్రణ కార్యక్రమం పై వైద్యాధికారులకు మరియు పర్యవేక్షణ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి గారు మాట్లాడుతూ రేబిస్ వ్యాధి లిస్సా వైరస్ వలన జంతువుల ద్వారా మనుషులకు సంక్రమిస్తుంది. ఒక కుక్క వల్లనే కాదు రేబిస్ వైరస్ సంక్రమించిన కుక్క, నక్క, పిల్లి, కోతి ,గబ్బిలం వంటివి గడిచిన రేబిస్ జబ్బు వచ్చే అవకాశం ఉంది. వైరస్ ఒంట్లో ప్రవేశించిన తర్వాత 1–3 నెలలోపు ఎప్పుడైనా రావచ్చు అయితే కొందరిలో మొదటి వారంలోపే రావచ్చు కొందరికి ఏడాది తర్వాత రావచ్చు కాబట్టి కుక్క కరిచిన వెంటనే వీలైనంత త్వరగా చికిత్స, యాంటీ రేబిస్ టీకాలను తీసుకోవాలి. కుక్కలు పిల్లుల వంటి జంతువుల్లో ఏది కరిచిన యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలి. రేబిస్ కారక వైరస్ నాడులను చేరుకొని గంటకు మూడు మిల్లీమీటర్ల వేగంతో ప్రయాణిస్తూ మెదడుకు వ్యాపిస్తాయి క్రమంగా రేబిస్ లక్షణాలు మొదలవుతాయి కాబట్టి కరిచిన తక్షణం చికిత్స చేసుకోవాలి వైరస్ నాడుల చేరుకోకముందుకే ప్రథమ చికిత్స మరియు టీకా కరుణ ముఖ్యం.కుక్క కాటుకు ప్రథమ చికిత్స: కుక్క గాటు గాయాన్ని సబ్బుతో దారగా పడుతున్న స్వచ్ఛమైన నీటితో శుభ్రంగా కడగాలి. గాయం వద్ద వైరస్ చాలా కాలము జీవించి ఉంటుంది. అక్కడ వైరస్ వృద్ధి చెందుతూ వస్తుంది. కాబట్టి కరిచిన వెంటనే ఎప్పుడు గుర్తిస్తే అప్పుడు గాయాన్ని కనీసం ఐదు నిమిషాల సేపైనా కడగాలి. 10–15 నిమిషాలు సేపు కడిగితే ఇంకా మంచిది. గాయాన్ని పొడిగా తుడిచి యాంటీ సెప్టిక్ లోషన్ రాసి అలాగే వదిలేయాలి. గాయం పెద్దగా ఉన్న కూడా సాధ్యమైనంత వరకు కుట్లు వెయ్యకపోవడమే ఉత్తమం ఒకవేళ కుట్లు తప్పనిసరిగా వేయాల్సి వస్తే వదులుగా వేయాలి

. వెంటనే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి 0,3,7,14,28 వ రోజు ఏంటి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాలూకా ఆసుపత్రిలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆంటీ రేబిస్ ఇమ్యూనో గ్లోబులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. కావున ప్రజలు కుక్క కరిచిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రతిమ చికిత్స చేసుకొని వెంటనే ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. దయచేసి మంత్రగాలను సంప్రదించరాదు, నాటు వైద్యం చేసుకోరాదు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రవికుమార్,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శివ శంకర్ ఎపిడెమియాలజిస్ట్ ప్రవల్లిక, డిపిఓ రేణుక,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంపీహెచ్ఈఓ విజయ్ కుమార్, బంగారయ్య పర్యవేక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా మార్చి22(వుదయం ప్రతినిధి): శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతిపరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరువివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులనుపరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతులఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకుతాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యావిద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకుఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షాకేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు.ఎలాంటి మాల్ప్రాక్టీస్కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగానిర్వహించాలని అధికారులకు సూచించారు.

# గ్రామీణ వ్యవసాయ కూలీల సమస్యలను తీర్చాలి.!

**– సమస్యలను పట్టించుకొనని కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించండి**

**– జాతీయ కార్యవర్గసభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపు**




హనుమకొండ, మార్చి 22(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని, స్వాతంత్రం వచ్చిన 77 ఏళ్ల తర్వాత కూడా ఉండడానికి ఇండ్లు, బ్రతుకుదెరువుకు భూమి లేని పేదలు కోట్లాదిమంది ఉన్నారని, ఇది అత్యంత ఘోరమైన విషయమని.... దీన్ని దృష్టిలో ఉంచుకొని పేదరికం రూపుమాపాల్సిన కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు గ్రామీణ పేదలకు బడ్జెట్ కేటాయింపుల్ని తగ్గించడమే కాకుండా అంతో ఇంతో ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేస్తున్నదని వెంకట్ రాములు అన్నారు. ఈరోజు హనుమకొండ బాలసముద్రం లో గల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో లిమునిగాల బిక్షపతి అధ్యక్షతనలి జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ ధనవంతులకు ముఖ్యంగా కార్పొరేట్లకు అనేక రాయితీలు ఇవ్వడమే కాకుండా వాళ్లకు బ్యాంకులు ఇచ్చిన లక్షల కోట్ల రుణాలను సైతం ఒకపక్క మాఫీ చేస్తూ ప్రభుత్వం పేదల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. అనేక దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న కొద్దో గొప్పో హక్కులను కేంద్రం కాలరాసే ప్రయత్నం చేస్తే అనుభవం ఉన్న కార్మిక వర్గం పదునైన పోరాటాలు చేసి ప్రభుత్వం మెడలు వంచక తప్పదని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి పెద్ద మొత్తంలో నిదులు కేటాయించి భూమిలేని వ్యవసాయకులకు సంవత్సరానికి 12000 పథకాన్ని సక్రమంగా మన పరచాలన్నారు. రాష్ట్రంలోని గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని, వారికి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంత పేదల సమస్యల పరిష్కారానికి వచ్చే నెల నుంచి క్రమ పద్ధతిలో పోరాటాలకు సంఘము రూపకల్పన చేసిందని, అట్టి పోరాటాల్లో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున సమీకరించబడాలని, అందుకు జిల్లా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా వెంకట్రాములు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజు%శీ%, సహాయ కార్యదర్శి బొట్టు భిక్షపతి, నాయకులు గోకల రాజయ్య, పసునూరి సునీల్, కొట్టెపాక రవి, జూపాక రవి తదితరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ.



కోదాడ టౌన్ మార్చి 22(వుదయం) రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నేడు పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లింలకు అతి పెద్ద పండుగ రంజాన్ ను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. 100 మంది పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, ముత్తువరపు రామారావు, లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి**



వెల్దండ మార్చి 22 (వు దయం ప్రతినిధి) మండలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించడాని యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి ఖండించారు .ఎలాంటి పిలుపు లేకున్నా మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,లింగం, శేఖర్,శ్రీనివాసులు, సైదులు, జగన్ లను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాలరాయడమే నని సీఎం రేవంత్ రెడ్డి సీఎం పదవి చేపట్టి సంవత్సరం అవుతున్నా ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయారని విమర్శించారు

# మా పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయకండి సారు

**ఎంపీడీవో కు మొర పెట్టుకున్న గ్రామస్తులు**



వెల్దండ మార్చ్ 22 (వు దయం ప్రతినిధి) గ్రామాభివృద్ధికి నిరంతరం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న మా పంచాయతీ కార్యదర్శి స్వప్నను బదిలీ చేయకండి సారు అని శనివారం మండల పరిధిలోని రాగాయపల్లి గ్రామస్తులు ఎంపీడీవోకు మొరపెట్టుకున్నారు రాగాయపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయడం పట్ల గ్రామస్తులు బదిలీ చేయొద్దు మా గ్రామ పంచాయతీకి కార్యదర్శి స్వప్ననే కొనసాగాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు గ్రామస్తులు భీమయ్య, శంషు, మల్లేష్, అనిల్, జంగమ్మ, వెంకటయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు

# సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను పరిశీలించిన: కమల్ రాజ్



మధిర మార్చి 22 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గం తొండల గోవవరం రెవిన్యూ పరిధిలో సాయిపురం కట్టలేరు నుండి సాగునీరు అందక ఎండి పోవడానికి సిద్ధంగా ఉన్న పంట పొలాలను రైతులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన జడ్పీ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్రాజు స్థానిక రైతులతో కలిసి రైతులకు జరుగుతున్న నష్టాన్ని ఎండిపోతున్న పంటలను పరిశీలించి గత పది సంవత్సరముల నుండి రైతులకు సమృద్ధిగా నీరు అంది పంటలు పండుతున్న భూములకు ప్రభుత్వం నాగార్జునసాగర్ మేనేజ్మెంట్ లోపం వల్ల కట్టలేరు ప్రాజెక్టు కింద ఉన్న ఈ రైతులకు నీరు సక్రమంగా అందడం లేదు కాబట్టి ఈ ఆయకట్టు రైతుల భూములకు తొందరగా నీరు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రైతులకు జరిగే నష్టాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, మధిర శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారామయ్య, నాగబాబు, పల్లపాటి కోటేశ్వరరావు, రామిరెడ్డి, పింగళి సూర్య ప్రకాష్, నరేడ్ల బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...



కుత్బుల్లాపూర్, మార్చి 22,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధిని రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/–, లను సీఎం సహాయనిధి నుండి మంజూరి చేయించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి, కొంపల్లి మున్సిపాలిటీ,132, 131, 128, 127 డివిజన్ల లోని చెందిన వెంకటేష్ గౌడ్, ఆవుల సత్తి రెడ్డి, అనిరుద్ లాల్, ఆవుల శోభ, శారదా, గోపాల రావు, ఊరడి రాములు, అన్నపూర్ణ, కులకర్ణి ప్రవీణ కు రూ. 60,000/–, రుషి రాజ్ రూ. 39,000/– ల మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ వీరేందర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కందాడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ప్రసన్న కుమార్, జెస్సి పాల్, రాజి రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి,

వెంకటేష్, గోపాల్ రావు, కాయుమ్ పషా, తిరుపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జలం ఒడిసిపట్టు... కరువును తరిమికొట్టు



నారాయణపేట టౌన్ మార్చ్ 22 (వుదయం ప్రతినిధి)ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జలఅవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు.జలం ఒడిసిపట్టు కరువును తరిమికొట్టు అంటూ విద్యార్థులు చేసిన ప్రదర్శనఎంతో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా నీటిని ఎలా కాపాడుకోవాలి? ఎలా పొదుపు చేయాలి.? నీటిని వృధా చేయకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు,ఉపాధ్యాయ బృందం మంగళ, శ్రీదేవి, శిరీష ,నిర్మల, శశిరేఖ, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహా,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు గడువు పెంపు



నారాయణఖేడ్, మార్చి22(వుదయం ప్రతినిధి): ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశకు దరఖాస్తు గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం తెలిపారు. ఈ పథకానికి ఎంపికైనవారికి స్టైఫండ్ ఉంటుందని అన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్హత ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు.

# బీసీ కులగణన దేశానికే ఆదర్శం..

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సీఎం రేవంత్ రెడ్డి కృషి ఫలితమే..**

**కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు సోమిడి అంజన్ రావు.**



పరకాల మార్చి 22 (వుదయం ప్రతినిధి)ం రాష్ట్రంలో బీసీ కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఫలితమేనని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు సోమిడి అంజన్ రావు ఒక ప్రకటనలో అన్నారు. స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని అన్ని పార్టీల మద్దతుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదింపజేసేందుకు ఢిల్లీకి వెళ్తున్నారని తెలిపారు. పార్లమెంట్ లో ఆమోదిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. 70 ఏళ్ల నుండి బీసీలకు రిజర్వేషన్లు ఏ ప్రభుత్వాలు చేయలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదికే బీసీ కులగణనతో పాటు బీసీ బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం సాదాసీదా విషయం కాదన్నారు. ఎన్నికలకు ముందు కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆశించిన ఫలితాలను అందిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దశల వారీగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందన్నారు. ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. బీసీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లతో బీసీ నిరుద్యోగ, ఉద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం శుభపరిణామం అన్నారు. రెండు బీసీ బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు సీఎం రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నీటిని సంరక్షిద్దాం కరువును తరిమికొడదాం..

రాయపర్తి మార్చి 22( వుదయం ప్రతినిధి):ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని, వరంగల్ జిల్లా భూగర్భ శాఖ సహకారంతో, మార్పు సొసైటీ ఆధ్వర్యంలో రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో, నీటిని సంరక్షిద్దాం.. కరువు తరిమికొడదాం.. ర్యాలీని నిర్వహించారు. అనంతరం రైతులకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జియాలజిస్ట్ బైరి రవి, భూగర్భ శాఖ జిల్లా అధికారి వెలుగు అశోక్, విచ్చేసి మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని భూగర్భజలాలనుకాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం నీరేనన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా ఎక్కువ విస్తీర్ణం సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు అధునాతన పద్ధతులను వట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వంట మార్పిడి [illegible] ఏఈఓ మనస్విని, మార్పు సొసైటీ వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ పోరెల్ల విష్ణన్, అడిషనల్ కో- ఆర్డినేటర్ లు, గాదెపాక శ్రీనివాస్, తోడేటి అంజనేయులు, రాయపర్తి సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, హైడ్రాలజిస్ట్ సర్దార్ గురుదేవ్ సింగ్, క్లస్టర్ ఏఈవోలు క్రాంతి, సాయి, సామాజిక కార్యకర్తలు పోలేపాక విశ్వపతి, చిన్నపాక రాంబాబు, గ్రామ రైతులు, గొల్లపల్లి సదా శ్రీనివాస్, లెక్కల నారాయణరెడ్డి, సుభాష్ రెడ్డి, మూడుకే యాకయ్య, బూడిద రవి, పోలేపాక శ్రీను, కందుకూరి రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి.

**పరీక్ష నిర్వహించిన, పరిసరాల పట్ల సంతృప్తి.**





యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 22 వుదయం ప్రతినిధి: ఎస్ఎస్సి పరీక్ష ల్లో భాగంగా శనివారం జరిగిన హిందీ పరీక్షకు రఘునాథపురం పరీక్షా కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్ష సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించి ప్రహరీ గోడ, గేటును పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి చెంది పరీక్షల చీఫ్ సూపరిండెంట్ జి కోటిరెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జె. ప్రభాకర్ లను అభినందించారు. పలు సూచనలు ఇచ్చారు. సిడబ్ల్యుఎస్ఎన్ ఇద్దరు విద్యార్థులు జాల గ్రామానికి చెందిన పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని గంధమల్ల అనన్య, రాజపేట ఉన్నత పాఠశాల విద్యార్థి రాము హిందీ సబ్జెక్టును ఎంపిక చేసుకొని గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి చందా రమేష్ అడిషనల్ కలెక్టర్ కు తెలిపారు. మరో ఇద్దరూ విద్యార్థినిలు తెలుగు, హిందీ పరీక్షలకు గైర్హాజరయ్యారని అందులో ఒకరు చనిపోగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

# బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయంలి : టీఆర్ఎస్.



యాదాద్రి భువనగిరి/ రాజపేట, మార్చి 22 వుదయం ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం అన్యాయం అని, విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం అసెంబ్లీ ముట్టడికి టీఆరెస్ పిలుపునివ్వగా రాజాపేట టీఆరెస్ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యా రంగానికి 7.57% నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని విమర్శించారు. గత బడ్జెట్ 2024 -25 లో విద్యా రంగానికి రూ. 21389 వేల కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది బడ్జెట్ 2025-26 లో 23,108 వేల కోట్లు కేటాయించిందని, దేశంలోని రాజస్థాన్,ఢిల్లీ, కేరళ లాంటి రాష్ట్రాలు విద్యపై రాష్ట్రాల బడ్జెట్ లో 20% శాతం పైగా ఖర్చు పెడుతుంటే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు 7% శాతం దాటలేకపోవడం దారుణం అని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో చేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందని అన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణం అని తెలిపారు. కాంగ్రెస్ విద్యార్థినిలకు ఉచిత స్కూటీలు ఇస్తామన్న గ్యారెంటీ ఏమైందని ప్రశ్నించారు. యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్స్ కి ప్రతినెల 10000 ఫెలోషిప్ ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది విమర్శించారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7.31% నిధులే కేటాయించి వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని, చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు విద్యా రంగానికి కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో

90% మంది విద్యార్థులు

బీసీ, ఎ స్సీ, ఎస్. టి. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, విద్యార్థులు స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 8000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చెయ్యకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో టీఆరెస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామని వారు హెచ్చరించారు.

# అంగడి టెండర్ లలో పలు అనుమానాలు

**బి ఆర్ యస్,నియోజికవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



హుస్నాబాద్ మార్చి22(వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ పట్టణం లోని అంగడి టెండర్ లో ఆదాయం తగ్గించేందుకు 2025 సంవత్సరం గాను, అంగడి టెండర్లో పాల్గొన్న టెండర్స్ దారులు రెండు సార్లు వేలం పాటలో పాల్గొని టెండర్ లో వేలం పాడకుండా బహిష్కరణచేయడం లో ఆంతర్యం ఏమిటి... ఈ వ్యవహారం పలు అనుమానాలకు తావునిస్తుందని, అన్నారు, గతం లోని అంగడి కి వచ్చిన ఆదాయం కంటే ఎక్కువ రావలిసిన ఉంది కానీ అంగడి టెండేర్స్ దారులు సిండికెట్ అయి వేలం పాటలో పాల్గొన్నకు%శీ%డా ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తుందని మున్సిపల్ అధికారులు అంగడి టెండర్ పాల్గొనే టెండర్స్ దారులకు డిపాజిట్ డబ్బులు ఎక్కువ పెంచడం వలన చాలా తక్కువ మంది టెండర్ వేలంలో తగ్గారని అందుకోసమే తక్కువ మంది టెండర్స్ లో పాల్గొన్నారు,తక్కువ మంది టెండర్ దారులు ఉండడం వలన ఇష్ట రాజ్యాంగ వ్యవహారిస్తుంద్రు ఆదాయం తగ్గే కొరకే వేలంలో పాల్గొనలేదు కాబట్టి అంగడి ఆదాయం తగ్గకుండా చూసే బాధ్యత మున్సిపల్ అధికారులదే అని మల్లికార్జున్ రెడ్డి,ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# కాసిపేట గనుల పై ఐ ఎన్ టి యు సి సంబరాలు.





కాసిపేట మార్చి 22 (వుదయం విలేకరి) కాసిపేట 1 ఇంక్లైన్, కాసిపేట 2 ఇంక్లైన్ గనుల పైన ఘనంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి మంత్రి మండలి సభ్యులకు పాలాభిషేకం చేసి సంబరాలను జరుపుకున్నారు ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం బీసీలకు 42% రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణకై అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు కృతజ్ఞతగా చేపట్టిన పాలాభిషేకం కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు,క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య,ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఐఎన్టియుసి సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడోయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారంగా కేంద్రంలో రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ కులగనణ చేపడతామని దేశ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే కులగణన చేసి,కమిటీ వేసి నివేదిక అనంతరం అసెంబ్లీలో బి. సి రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతం పెంచడం,ఎస్ సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా చట్టం చేయడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎప్పుడో బ్రిటిష్ కాలంలో 1931 లో బిసి కులగరణ సమగ్ర కులగణన జరిగిందని అప్పటినుండి నేటి వరకు బీసీ కులాలను చేపట్టకపోవడంతో రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన జోడోయాత్ర లో బీసీ కులస్తులు పడుతున్న వేదనను వారి కష్టాలను దగ్గరుండి చూసి బీసీ సమగ్ర కులగణన అవసరం అనే ఒక నిర్ణయానికి వచ్చి ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని,ఆ నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు ఆరాధ్యుడుగా మారారని, ఈ నిర్ణయంతో బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో విశేషమైన అవకాశాలు వస్తాయని బీసీల అభ్యున్నతిని నిజాయితీగా కాంక్షించే వ్యక్తి రేవంత్ రెడ్డి నీ ,30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై దళిత సోదరులు చేస్తున్న పోరాటాలను నిజం చేస్తూ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి దళితుల ఆశాజ్యోతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వనికి,ఐ ఎన్ టి యు సి కి ఉద్యోగులు అండగా ఉండాలని అన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వం లో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయుటకు,నూతన గనులను దక్కాలంటే వేలం పాటలో పాల్గొనాలని మాకు మద్దతు ఇస్తున్న సంఘాన్ని కలుపుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క నీ కలిసి తెలియచేసి అమలు జరిగేలా, సొంతింటి కల మన నాయకులు సెక్రెటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారని అన్నారు.ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య మాట్లాడుతూ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ ,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండల చైర్మన్ శ్రీ బి జనక్ ప్రసాద్ సింగరేణి కాపాడుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని సింగరేణి వేలంపాట కు వెళ్లి కొత్త గనులను తీసుకురావడానికి కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి సింగరేణి వివిధ అనుబంధ రంగాల్లో అడుగుపెట్టడానికి ఎంతో ఆలోచన చేస్తూ సింగరేణి పరిరక్షణకై నడుం బిగించారని,కాంట్రాక్టు ఉద్యోగులను కాపాడుకోవాలని ఉద్దేశంతో వారికి 5000 రూ బోనస్ ఇప్పించడం,వారికి వైద్య సదుపాయాలు,ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం జరిగిందని, వారి నాయకత్వానికి ఉద్యోగులు అందరు బలపరచాలని అన్నారు.కాసిపేట గనిలో ఉద్యోగులకు బెదిరింపులకు గురి చేస్తూ,చార్జి షీట్లు, సస్పెన్షన్ చేస్తూ మానసికంగా ఇబ్బందులు చేస్తే శశికాంత్ అనే ఉద్యోగి అస్వస్థతకు గురై హాస్పటల్ పాలైనారని,వారి పద్ధతులు మానుకోవాలని, డిప్యూటీ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ కార్యదర్శి పానుగంటి వెంకట స్వామి,కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శులు శంకర్ రావు,బన్న లక్ష్మన్ దాస్, ఏరియా నాయకులు సీద్రాల రాజన్న,పిట్ సెక్రెటరీ శనిగారపు రవీందర్,నాయకులు సోగాల కన్నయ్య,పిట్టల శివ కుమార్,అడెపు శ్రీకాంత్,దినేష్,సంపత్,నాగరాజు,అట్లా సంపత్,ముత్తమల్ల శ్రీనివాస్, బాల్త శ్రీనివాస్,సంతోష్ పాండే,కాసిపేట 2 ఇంక్లైన్ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ చింతం రవి కిరణ్,గొల్ల రాజేందర్,గణపతి అంజి,కండే నవీన్,రామ్మోహన్,అయిల్లా రవి,రవి, ఉద్యోగులు,బి సి,ఎస్ సి సంఘాల నాయకులు,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో మత్స్యకారులకు మొండి చేయి చూపిన రేవంత్ రెడ్డి: రాజపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 22 వుదయం ప్రతినిధి:అసెంబ్లీలో ఎన్నికల్లో భాగంగా రేవంత్ రెడ్డి బీసీ డెక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ తెలుగు ముదిరాజ్ మత్స్యకారు సంక్షేమ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తానని హామీ ఇచ్చి తెలుగు ముదిరాజ్ మత్స్యకారులకు బడ్జెట్ కేటాయించకుండా మొండి చెయ్యి చూపించారని రాజపేట మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి విమర్శించారు. శనివారం ఆయనను పోలీసులు ముందస్తు అరెస్టు చేయగా మాట్లాడారు. రాష్ట్రంలో 60 లక్షల మంది తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల అంశాలపై నీళ్లు చల్లిందన్నారు.

హామీలను మరచిపోయి అసెంబ్లీ సమావేశాలలో. బీసీ డి నుండి. బీసీ ఏ కు మార్చాలని కనీసం చర్చ కూడా రావడం లేదన్నారు 2024-2025 సంవత్సరం ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో 90 కోట్ల చేప పిల్లలు ఇస్తామని 50% 40 కోట్లు నాణ్యమైన చేప పిల్లలు ఇస్తామని 19 కోట్ల చేప పిల్లలు మాత్రమే ఇవ్వడం జరిగిందని, కొన్ని జిల్లాల్లో అవి కూడా ఇవ్వలేదని తెలుగు ముదిరాజ్ మత్స్యకారులను మోసం చేసిందని, మత్స్యకారుల సంఘం కోసం కొత్త స్కీములు తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. మత్స్యశాఖ కార్మికులను మర్చిపోయిన ప్రభుత్వానికి కనువిప్పు చూపే సమయం దగ్గరలోనే మంత్రి పదవి ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని, ఎమ్మెల్సీ పదవులో మొండి చేయి రాష్ట్ర నామినేటెడ్ చైర్మన్ పదవులల్లో కూడా ముదిరాజులకు అవకాశం కల్పించడం లేదన్నారు. ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఇప్పటివరకు నిధులు కేటాయించలేదని, ముదిరాజ్ ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సీట్లు సంపాదించుకుంది గాని ముదిరాజులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధంగా ఉండగా లిరాజపేట మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి ని ఉదయం తన నివాసం దగ్గర ముందస్తు అరెస్టు చేసి లిరాజపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముదిరాజ్ సామాజిక వర్గం ప్రభుత్వాలు హక్కులను కూడా తెలియజేయకుండా గొంతు నొక్కుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ కొరకు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పులి చంద్రమౌళి అన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనాలు చెల్లించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**



దమ్మపేట, (వుదయం ప్రతినిధి): మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయలు వేతనాలు పెంచాలని దశల వారీగా అనేక ఆందోళన నిర్వహించిప్పటికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో వంట కార్మికులు ప్రస్తావనే లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. ఎన్నికల హామీ మేరకు మధ్యహ్న బొజనం కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లించాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల ఇరవై నాలుగు న ఇందిర పార్కు వద్ద ధర్నా ను విజయవంతం చేయాలని, సమస్యలు తో కూడిన వినతిపత్రాన్ని శనివారం యంఈవో కీసరి లక్ష్మీ కీ అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలు ఇవ్వాలని అనేక ఆందోళన ఫలితంగానే వంట పాత్రలు మంజూరు అయ్యాయి అని ఇది సిఐటియు పోరాట ఫలితమేని, మండలం లో ఇంకా ఎనిమిది పాఠశాలలకు విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్నరని మంజూరు కాలేదని ఆ పాఠశాలల కుడా వంట పాత్రలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఆబోతు చెన్నకేశవులు, ఈశ్వరమ్మ, కుమారి, సుగుణ సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డిని సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్,మార్చి22వుదయం (ప్రతినిధి): విశ్రాంత ప్రిన్సిపల్, కాలమిస్ట్, రచయిత, సంఘ సేవకులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి ఈ రోజు 60వ సారి రక్తదానం చేసిన శుభ సందర్భంగా ఆయనను కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ దుశ్శాలువాతో సన్మానించి మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ రోజు కరీంనగర్ నాగేశ్వరా డిగ్రీ పిజీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 60వ పర్యాయం స్వచ్ఛందంగా రక్తదానం చేసి తన సేవానిరతిని చాటుకున్నారు.

ఈ విషయం తెలుసుకున్ బండి సంజయ్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డిని సన్మానించి ఇలాంటి నిస్వార్థ సేవలు మరిన్ని కరీంనగర్ పౌర సమాజానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యూత్ ప్రాజెక్టు బాధ్యులు యాదవ రాజు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్, నాగేశ్వరా కళాశాల చైర్మన్ బి వి ఆర్ గోపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, రెడ్‌క్రాస్ బాధ్యులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు






సంగెం మార్చి22(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ సూచనల మేరకు వరంగల్ జిల్లా మొదటి, మూడవ అదనపు జూనియర్ న్యాయమూర్తులు నందికొండ రితిక, హారిక ఆటోనగర్ లో శనివారం నూతనంగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో యం.జి.యం. ఎదురుగా భవన నిర్మాణ,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కార్మికుల లబ్ధి కొరకు ఈ చట్టం ప్రవేశ పెట్టబడిందని అన్నారు. కార్మిక చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని వారు అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన నిర్మాణ కార్మికులు పనులలో ఉండరాదని తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులు, వేరే ఇతర కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డును పొంది ఉండాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్నట్లయితేనే సదరు సంక్షేమ పథకాల లబ్ధి పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు వర్తించే వివాహ బహుమతి పథకం, ప్రసూతి లబ్ధి పథకం, ప్రాణాంతక ప్రమాదాల లబ్ధి పథకం, ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించే పథకం, సాధారణ మరణ లబ్ధి పథకం, జాతీయ పింఛను పథకం సంక్షేమ పథకం మొదలగు పథకాల గురించి కార్మికులకు వివరంగా తెలిపారు. లేబర్ కార్డు జాప్యత, లేదా సంక్షేమ పథకాల జాప్యత ఎదుర్కొంటున్నట్లయితే న్యాయ సేవాధికార సంస్థలకు తెలియజేసి, సత్వర న్యాయం పొందాల్సిందిగా సూచించారు. అనంతరం కార్మికులకు లేబర్ కార్డులను న్యాయమూర్తుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి. నారాయణస్వామి, ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ మేనేజర్ సరవనన్ కుమార్,కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవాలయ భూములను కాపాడుదాం

## హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు తగదు
## భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ మార్చి22(వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ పట్టణంలో కాకతీయ కాలముల నుండి వెలసిన ఎల్లమ్మ దేవాలయానికి సంబందించిన భూములను కుహనా రాజకీయ నాయకులు మతఛాందస్తవాదులు ఏదో ఒక రెవెన్యూ లోపాన్ని అడ్డు పెట్టుకొని దేవాలయ భూముల్ని ఆక్రమించుకుంటామనడం వారి అవివేకానికి నిదర్శనం, ఈ ఎల్లమ్మ దేవాలయానికి ఎలాంటి సంబంధం లేకున్నా హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ని అర్థరహితంగా విమర్శించడం మంత్రి కి ఉన్నా మంచి పేరును బదనాం చేయడానికి తప్ప మరోటి కాదు, కుహానా రాజకీయ నాయకులతోపాటు మతఛాందస్తవాదులు ఆరోపణలు చేయడం సరికాదని దేవాలయ భూమిని ఎవరు కూడా ఆక్రమించిన ప్రాణాలకు తెగించైనా ఎల్లమ్మ దేవలయ భూమిని కాపాడుకుంటామని భారతీయ కిసాన్ సంఘ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు,మా తాతలు తండ్రుల నుండి ఎల్లమ్మ దేవాలయ భూమి, చుట్టూ గతంలో ఎడ్లబండ్లు తిరుగుతూ ఎడ్ల బండ్లు తిరిగిన చుట్టుప్రక్కల కూడా దుకాణాలు ఏర్పాటు చేసుకునే అంత వీలుగా విశాలమైన భూమి ఉండేది కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలతో దానిని మాభూమి అనుకుంటూ రాజకీయం చేసి కబ్జా చేసిన విషయము హుస్నాబాద్ ప్రజలందరికీ తెలిసిందే కానీ దానినే అలుసుగా చేసుకొని




ఒక ముస్లిం సంస్థ నాయకుడు గతంలో వారికి భూమి ఉన్నదని ఆ భూమి దేవాలయ భూమిలో ఉన్నదని హైకోర్టులో వేసిన తర్వాత హైకోర్టు ఎలా చెప్తే అలా నడుచుకోవాలి తప్పితే దానికి కొంతమంది కుహనా రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు మద్దతు పలుకుతూ దేవాదాయ భూమిని ఆక్రమించుకుందామని చూస్తున్నారు దేవాదాయ భూమి పైన ఎవరికి కూడా హక్కులు లేవు గతంలో ఉన్నట్టు ఇప్పుడు కూడా మోకా పైన భూమి ఉన్నది రెవెన్యూ, లోటుపాట్లతో వారు వారి యొక్క రికార్డులు నమోదు చేసుకొని హైకోర్టులో దాఖలు చేస్తే దానికి మంత్రి కి ఏమి సంబంధము అతను హుస్నాబాద్ కు సంబంధించిన శాసనసభ్యులు కానీ ఎవరికి కూడా వత్తాసు పలకడం లేదు కేవలం అతనిని బదనాం చేస్తేనే మేము దర్జాగా కబ్జా చేయొచ్చులే ఆలోచనతో కుహనా రాజకీయ నాయకులు, ముస్లిం నాయకులు కు వత్తాసు పలుకుతున్నారు,హైకోర్టులో పిటిషన్ దారు దేవాదాయశాఖ వారు లీగల్గా చూసుకుంటారు, కాని మంత్రి కి ఏమి సంబంధము ఇలాంటి చౌకబారు ఆరోపణలు మానుకోవాలి ఎల్లమ్మ దేవాదాయ భూమిని ఏం మాత్రం కూడా కబ్జా చేసిన హిందూ సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# కోటకొండ ను మండలం చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలి... బిజెపి డిమాండ్



నారాయణపేట టౌన్ మార్చ్ 22 (వుదయం ప్రతినిధి) నారాయణపేట మండలం కోటకొండ గ్రామాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కోట కొండను మండ లంగా ప్రకటించి ఎమ్మెల్యే ,సి ఎం రేవంత్ రెడ్డి హామీని నిల బెట్టుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కేంచే. శ్రీనివాసు లు డిమాండ్ చేశారు. నారా యణ పేట మండలం లోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని బీజేపీ నాయకులు శనివారం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం సమ ర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కేంచే శ్రీనివాసులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత పరిపాలన సౌలభ్యం చిన్న జిల్లాలు,కొత్త మండలాలు చేశారు.కానీ కోటకొండ గ్రామా న్ని మండలంగా చేయడంలో అధికారులు,ప్రభుత్వం విఫల మైందని అన్నారు.అది సాధిం చాలని కోటకొండ పరిసర గ్రామంలో రాజకీయ పార్టీల ను పక్కనపెట్టి 154 రోజులు నిరసన దీక్షలు చేప ట్టిన ఫలి తం లేకుండా పోయింద న్నారు.ప్రస్తుతం ముఖ్య మంత్రి ఎన్నికలలో ఈ ప్రాంతంలో పర్యటిస్తూ మేము అధికారం లోకి నెల రోజుల లోపు గార్లపాడు, కోటకొండ, కాన్ కుర్తి గ్రామాలను మండ లాలుగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి మా ప్రాంత ప్రజలకు ఆశచూపి గద్దెనెక్కి హామీ మరిచిపోయారని విమ ర్శించారన్నారు. ప్రాంత ప్రజలకు నిరాశ మిగిల్చిందనీ అన్నారు.ఇప్పటికైనా పరిపా లనను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన మాట నిలుపుకొని అన్ని అర్హతలున్న కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి మెడిక ల్ కళాశాల ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఎంపీ డికె అరు ణమ్మ మండల ఆవశ్యక త దానికొరకు పోరాడుతున్న విధానాలను అప్రాంత పరిస్థి తులనుతెలియజేయడం జరిగిందన్నారు.అయిన ప్రభు త్వంలో చలనం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎంఎల్ఏ ,ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని అర్హతలు ఉన్న కోట కొండ ను వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో కొంగారి రాములు, వేపూరు రవి, సాకలి రామకృష్ణ,కావాలి నర్సింలు,బొక్కి బాలరాజు, సాకబాలస్వామి,బాలప్ప,గోవర్ధన్, వేపూర్ నర్సిరెడ్డి, రఘు,సూర్తి సాయి, సాకాలి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలనలేని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఎల్ రవి.





భూపాలపల్లి మార్చి22(వుదయం ప్రతినిధి): ములుగు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది అనేక మైన సమస్యలు వచ్చాయని లిఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూలి సమయపాలన లేకుండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ములుగు మండలంలోని ముద్దనూరు తండా, పందికుంట, నౌశతండా ప్రభుత్వ పాఠశాలలో ఇష్టానుసారంగా ఉపాధ్యాయులు వచ్చి పోతున్నారు పేద మధ్యతరగతి విద్యార్థులు చదువు చెప్పలేని పరిస్థితిలో ఉన్న ఉపాధ్యాయులను కాంప్లెక్స్ %హ్మ్రఎ% మరియు మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఆయా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారని అదే విధంగా ఉపాధ్యాయులు ఫోన్లు పట్టుకొని కాలక్షేపం చేస్తున్నారు అన్నారు అదేవిధంగా ఆయా పాఠశాలలో కనీసం త్రాగునీరు , బాతురుములు ,ఫ్యాన్లు లేక పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని వెంటనే ఆ పాఠశాలలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జాతీయ రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలి

## – హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మార్చి 22(వుదయం జిల్లా ప్రతినిధి) : సిద్దిపేట– ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డీజీ పరిధిలో జిల్లాకు సంబంధించి నిర్మాణంలో ఉన్న రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సిద్దిపేట– ఎల్కతుర్తి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులపై జాతీయ రహదారుల శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట– ఎల్కతుర్తి వరకు 63.64 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు ఉండగా హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న 17.5 కిలోమీటర్ల లో ఇప్పటివరకు 16.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తయిందని జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఎల్కతుర్తి, ముల్కనూర్ పరిధిలో ఒక్క కిలోమీటర్ దూరం వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లా పరిధిలో ఉన్న ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు మొత్తం మే నాటికి పూర్తవుతాయని అధికారులు తెలుపగా ఏప్రిల్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట ఇరువైపులా మొక్కలను నాటడంతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ డీఈఈ మనోహర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమనీయంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో
- పాల్గొన్న రామేశ్వరరావు కుమారి దంపతులు
- రామ్మోహన్రావు అరుణ దంపతులు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



మేళ్లచెరువు /హుజూర్నగర్ మార్చి 22 (వుదయం ప్రతినిధి):జై శ్రీమన్నారాయణ స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనగర్ కాలనీ మేళ్లచెరువు నందు వేంచేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఏకోత్తర సహస్ర కళాశాభిషేక ప్రయుక్త 27వ మహోత్సవ శుభ బ్రహ్మోత్సవములలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మరియు

అహోబిల రామానుజన్ జీయర్ స్వామి వారు, దేవానాద జీయర్ స్వామి వారి సమక్షంలోశ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి తిరిగి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితులు మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాలు శాస్త్రోక్తముగా ఈ కళ్యాణ మహోత్సవం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీర స్వామి వారి తీర్థ గోష్టిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి గారు మాట్లాడుతూ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంవలన మహా సిమెంట్స్ ఈ స్థాయికి చేరుకుందని, దేశంలోనే ఒక మహా బ్రాండ్ ల్యాండ్ మార్క్ గా నిలిచిపోయిందని అయన అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఉన్న గత 27 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం మేళ్లచెరువుకి బ్రహ్మోత్సవ కార్యక్రమములకు రావటం తన యొక్క అదృష్టంగా భావిస్తున్నాను అని చిన్న జీయర్ స్వామి అన్నారు.స్వామి గారి అనుగ్రహం వల్ల ప్రజలు సుభిక్షంగా ఉండగలుగుతున్నారని విశ్వాసంతో స్వామిని పూజ చేయాలని ఆయన అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో భాగస్వాములైనటువంటి మై హోమ్ సిమెంట్స్ కార్మికులకు ఉద్యోగులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థలో 10 సంవత్సరములు మరియు 20 సంవత్సరాలు పని చేసినటువంటి కంపెనీ ఉద్యోగులకు 5 గ్రాములు బంగారు నాణేలు స్వామీజీ అందజేశారు, అలాగే ఈ సంవత్సరమువిశ్వావసు నామ సంవత్సర ఉగాది సంవత్సర పంచాంగ క్యాలెండర్ విడుదల చేసి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరావు, శ్రీకుమారి దంపతులు, మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు,వైస్ చైర్మన్ జూపల్లి వినోద్ రావుభార్గవిదంపతులుమేనేజింగ్ డైరెక్టర్ జూపల్లి రంజిత్ రావు, రజిత దంపతులు, జూపల్లి రాములావు, మేఘన దంపతులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాంబశివరావు, డైరెక్టర్ ఆపరేషన్స్ చంద్రశేఖర్ పాండే, సీనియర్ ప్రెసిడెంట్ జగదీష్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ ఆర్ లక్ష్మీనారాయణ ఎర్రబెల్లి మురళీధర్రావు,యన్.శ్రీనివాసరావు అనురాధ దంపతులు ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

# శిక్షణ సామాగ్రిని అందజేత



నారాయణ ఖేడ్ మండలం మార్చి22(వుదయం ప్రతినిధి): లోని మంగల్ పేట్ బంజారా భవన్ లో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం వారి ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారి సహకారం తో మహిళలకు వ్యాపార సంబంధిత శిక్షణ కార్యక్రమానికి శిక్షణ సామాగ్రిని అందజేసిన మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్

ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగుపడితేనే కుటుంబాలు బాగుపడతాయని ,బంజారాల అభివృద్ధికై ఎన్నో కార్యక్రమాలు మన మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు బంజారా భవన్ ను నిర్మించారని మరియు వెంకటాపూర్ చౌరస్తాలో 20 గుంటల భూమిని సంత్ శ్రీ రామ్ రావు మహారాజ్ స్మృతి వనానికి కేటాయించారు అన్నారు ఇప్పుడు ఈ బంజారా భవన్ ఇలా ఉపయోగపడడం చాలా సంతోషంగా ఉందన్నారు, నూతన తాండాలకు గ్రామపంచాయతీలగా ఏర్పాటుచేసి తారు రోడ్లు, నిర్మించారని,కమ్యూనిటీ భవనాలు నిర్మించారని తెలియజేశారు మునుముందు కూడా మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేయడానికి వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. మహిళలు ఈ సందర్భంగా రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ గారికి మరియు వారితోపాటు వచ్చిన నాయకులకు సన్మానించారు ఈ సందర్భంగా నాయకులు, సంస్థ డైరెక్టర్ వంగ రాజేంద్రప్రసాద్ గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, సుమలత ,స్వప్న, విజేత, కోఆర్డినేటర్ రాజు నాయక్ నారాయణఖేడ్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నగేష్, సత్యగామ మాజీ సర్పంచ్ వెంకన్న ముదిరాజ్, తుర్కపల్లి తండా సర్పంచ్ రవి నాయక్, నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్వీ అధ్యక్షులు అంజా గౌడ్, నారాయణఖేడ్ మండల యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, తుర్కపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య, మండల నాయకులు శంకర్ నాయక్, సుధాకర్,డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వి నాయకులు అరెస్టు

జడ్చర్ల, మార్చి22(వుదయం ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయం భూముల అమ్మకానికి నిరసిస్తూ శనివారం చలో అసెంబ్లీ కార్యక్రమంకు వెళుతున్న జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులు ఫైజుల్లషరీఫ్, మహేష్, ఇర్షాన్ లను శనివారం అరెస్టు చేసి నవాబుపేట పీస్ తరలించారు. వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం కాకుండా పోరాడుతున్న తమను ముందస్తు ఆరెస్టులతో ప్రభుత్వం అడ్డుకోవడం తగదని, ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా పోరాటాలు ఆపబోమని హెచ్చరించారు.

## నీటిని సంరక్షించే బాధ్యత అందరిది

ఆలేరు, మార్చి22(వుదయం ప్రతినిధి): నీటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని సామాజిక కార్యకర్త తుమ్మ సతీష్ అన్నారు. శనివారం మునగాల మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. నీరు జీవనాధారం అని అన్నారు. దేశంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతాంగానికి నష్టాలను మిగిల్చాయని.. పంటలకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని అన్నారు.

# ఇందిరా మహిళ శక్తి పథకంలో మహిళ వికలాంగులకు వాటా ఎంత?

### ɿమహిళ వికలాంగుల సాధికారత, స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలి
### ɿమహిళల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తాం
### ఎన్.పీ.ఆర్.డీ.సదస్సులో వక్తలు




హైదరాబాద్,మార్చి22వుదయం ప్రతినిధి): వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహిళా వికలాంగుల సాధికారత-సంక్షేమం అనే అంశంపై రాష్ట్ర సదస్సు సి సాయమ్మ అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.మహిళా వికలాంగుల సాధికారత, సంక్షేమ%శీ% పై తీర్మాణాన్ని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి వరమ్మ ప్రవేశపెట్టినారు. ఈ సందర్బంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి మాట్లాడుతూ
మహిళా వికలాంగుల సాధికారత, విద్యా, స్వయం ఉపాధి, ఆరోగ్యం, భద్రత,రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సామాజిక, రాజకీయ, ఆర్థిక రంఘాల్లో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించే లక్ష్యంతో 1975 నుంచి ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు.మహిళలు, మహిళా వికలాంగులపై వేధింపులు, లైంగిక దాడులు పెరుగుతున్నయి.మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో ఉన్న అంశాలను అమలు కావడం లేదు. పితృస్వామ్య సంస్కృతి ప్రభావంతో, మహిళలు సాధారణంగా లింగ వివక్షను ఎదుర్కొంటున్నారు . వైకల్యం ఉన్న మహిళలు తమ లింగం కారణంగా వివక్షను అనుభవించడమే కాకుండా, వారి వైకల్యం కారణంగా కూడా వివక్షకు గురవుతారు. వైకల్యం లేని వ్యక్తులతో పోలిస్తే, వైకల్యం ఉన్న మహిళలు పేదరికం, విద్య మరియు ఉపాధిలో పరిమిత అవకాశాలు మరియు పేద ఆరోగ్య పరిస్థితులతో సహా వివక్షత పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వైకల్యం ఉన్న పురుషులతో పోలిస్తే వైకల్యం ఉన్న మహిళలు కూడా హీనమైన జీవితాలకు గురవుతున్నారు. వైకల్యం ఉన్న స్త్రీలు జీవితంలోని వివిధ సందర్భాలలో వైకల్యం ఉన్న పురుషుల కంటే ఎక్కువగా వివక్షకు మరియు దుర్వినియోగానికి గురవుతున్నారు. వైకల్యం కారణంగా మహిళ వికలాంగులు వివాహం చేసుకోవడంతో పాటు పిల్లలను కని పెంచడంలో అవకాశాలను కోల్పోతున్నారు. మన సమాజంలో వైకల్యం ఉన్న మహిళల పట్ల వివక్షత మరియు తక్కువ స్థాయి పరిస్థితులు ఉన్నప్పటికీ, జనాభా సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మహిళ వికలాంగుల జీవన నాణ్యత ఇప్పటికీ వైకల్యం ఉన్న పురుషుల కంటే తక్కువగా ఉంది. 37% వైకల్యం ఉన్న పురుషులు ప్రాథమిక పాఠశాల నుండి పట్టభద్రులు కాలేదు. వైకల్యం ఉన్న మహిళలకు ఈ శాతం దాదాపు రెట్టింపుగా ఉంది. 67.3% వైకల్యం ఉన్న మహిళలకు ప్రాథమిక డిప్లొమా లేదని తేలింది. ఉపాధిలో కూడా అంతరం ఉంది. వైకల్యం ఉన్న పురుషుల ఉపాధి రేటు 50%కి దగ్గరగా ఉంది కానీ వైకల్యం ఉన్న మహిళలకు ఇది 25.48%కి పడిపోయింది. తక్కువ జీవన నాణ్యత మరియు మన సమాజంలో వైకల్యం ఉన్న మహిళలు ఎదుర్కొంటున్న ప్రమాదాలు ఈ పరిస్థితులను అన్వేషించడానికి మరియు ఈ జనాభాకు పరిష్కారాలను అందించడానికి కృషి అవసరమని సూచిస్తున్నాయి. సామాజిక సహాయం, వైకల్య మద్దతు, మహిళల ఆరోగ్య



అవసరాలపై ప్రత్యేక దృష్టితో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ కల్పించడం ద్వారా దాదాపు 38 మిలియన్ల మంది తల్లులకు ప్రసూతి ప్రయోజనాలు, 100 మిలియన్ల మంది మహిళలు, పిల్లలు మరియు కౌమారదశలో ఉన్న బాలికల పోషకాహార, ఆరోగ్యం మరియు పెరుగుదల అవసరాలను పోషన్ ట్రాకర్ ద్వారా అందించాలి.నేటి సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవడానికి సమతుల్య నియంత్రణ అవసరం, ముఖ్యంగా సామాజిక రక్షణ వ్యవస్థల కోసం ఇ-గవర్నెన్స్‌ను ఉపయోగించుకోవడం ద్వారా మహిళ వికలాంగులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు అవకాశం ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో సంక్షేమ పథకాలకు నిధుల కోత విదిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.

హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పి ఉమర్ ఖాన్, వీఆర్సీ మాజీ డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. మహిళలకు చదువు కునే అవకాశాలు లేకపోవడం వలన వెనకబడుతున్నారని అన్నారు. చదువు ఉంటేనే సమాజంలో గుర్తింపు గౌరవం వస్తుందని అన్నారు. మహిళలకు రాజకీయ రిజర్వేషన్స్ అమలు చేయడంలో పాలక పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. మహిళా వికలాంగులను ప్రత్యేక%శీ%గా చూడాలని అన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.కే.సలీమ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి మాట్లాడుతూ సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో నిర్ణయాలు చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం చేయాలని పాలకులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధక కమిటీలను వేయాలని డిమాండ్ చేశారు.సావిత్రి బాయి పూలె ఇచ్చిన స్ఫూర్తితో మహిళలు చదువుకునేందుకు ముందుకు రావాలని అన్నారు

ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది మహిళా వికలాంగులున్నారు ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పందం పత్రంలోని ఆర్టికల్ 3,6లలో మహిళా వికలాంగుల హక్కులు పొందుపరచినా అమలు కావటం లేదు మహిళా వికలాంగుల్లో వివాహం కానీ వారి సంఖ్య సాధారణ మహిళలతో పోల్చితే నాలుగు రెట్లు అధికంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతి అనే సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైనది.మహిళా మానసిక వికలాంగులు 70 శాతం లైంగిక దూరక్రమణకు గురవుతున్నారన్నారు గృహహింస చట్టంలోని సెక్షన్ 3(బి),(డి)మహిళా వికలాంగులు వినియోగించుకోవడం లేదు. వారి హక్కులు, రక్షణ కోసం ఎన్‌పీఆర్‌డీ నిరంతరం పోరాడుతుంది మహిళా వికలాంగులపై వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి మహిళా వికలాంగులను వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. పెండ్లి కానీ మహిళా వికలాంగులకు ప్రభుత్వమే హోమ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఇందిరా మహిళ శక్తి పథకం అమలులో భాగంగా కోటి మంది మహిళలకు అందిస్తున్న పథకాల్లో 5శాతం మహిళ వికలాంగులకు కేటాయించాలి. రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగ మహిళ వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన ఏబీవీపీ ...

### విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని ధర్నా




మేడ్చల్, మార్చి 22,(వుదయం ప్రతినిధి ),అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ శాఖ అధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యారంగ బడ్జెట్ 7.53 శాతం ను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా విద్య వ్యవస్థలో ఎలాంటి మార్పు లేదని విద్యార్థులేమో పాడుబడ్డ బంగ్లాలో పురుగుల అన్నం తింటూ బ్రతుకుతున్నారని ప్రజా ప్రతినిధులు మాత్రం ఏసీ కారులో ఏసీ రూమ్ లో నాణ్యమైన బాసుమతి అన్నం తినడం ఎంతవరకు న్యాయం అని విద్యార్థుల భవిషత్తుకోసం రాష్ట్ర ప్రభుత్వం 7.57 శాతం బడ్జెట్ ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం అని కనీసం కార్పొరేట్ లోనో ప్రైవేట్ లోనో ఉద్యోగం చేసుకుందాం అంటే అటు ఫీ రెంబర్సుమెంట్ స్కాలర్షిప్ రాక సర్టిఫికెట్స్ తీసుకోలేక విద్యార్థుల జీవితాలు ఛిద్రం అవుతున్నాయని విద్యార్థుల జీవితాలతో పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు ప్రభుత్వం చెలగటమాడుతున్నాయని ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి 15% నిధులు విద్యారంగానికి కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ మృత్యుంజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగేంద్ర, భాగ్యనగర కార్యవర్గ సభ్యుడు వివేక్, వినయ్, కొండల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

బూర్గంపహాడ్ మార్చి 22(వుద యం):మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో శనివారం పాల్వంచ మండలం పాండురంగాపురం తవిసలా గూడెం గ్రామానికి చెందిన అనసూరి పర%శీ%దామ చారికి 8000/-రూ ఆర్థిక సహాయం అందించారు. వృత్తి రీత్యా కార్పెంటర్ గా పనిచేస్తున్న అతనికి కొన్ని నెలల క్రితం తీవ్ర అనారోగ్యం కారణంగా ఖమ్మం లోని ప్రవేట్ హాస్పిటల్ లో వెళ్లగా అక్కడ వైద్యులు రెండు కిడ్నీలు పాడవి పోయినవి అని తెలపగా అప్పటి నుండి పాల్వంచ లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు డయాలసిస్ చేయించుకుంటూ తన ఆనారోగ్యంకారణంగా పని చేసే పరిస్థితి లేకపోవడం పూట గడవని స్థితి మందులు కూడా కొనడానికి ఆర్థిక స్తొమత లేకపోవడంతో నేస్తం ట్రస్ట్ ని సంప్రదించడం జరిగింది.ఈ సందర్భంగా నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి



మాట్లాడుతూ చేయి-చేయి కలుపుదాం-చేయూత నిద్దాం అనే నినాదంతో సహాయం చేయాలనే సంకల్పం తో మేము 14 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్ లో కూడా పేదవారికి సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ట్రస్ట్ నుండి పరందామాచారికి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి గౌరవ సలహాదారులు సంకా సురేష్ సభ్యులు కైపు రమేశ్ రెడ్డి డి బాలనారాయణ తవుడోజు నాగాచారి పాల్గొన్నారు.

## వర్గీకరణ ర్యాలీని విజయవంతం చేయండి

### ఎంఆర్పిఎస్ మండల ఇంఛార్జి గణేష్

బెల్లంపల్లి, మార్చి22 (వుదయం ప్రతినిధి)



గత 30 ఏళ్ళ సుదీర్ఘపోరాటం ఫలితంగా ఎస్సి వర్గీకరణ కల సాకారం నెరవేరిన సందర్భంగా 23న ఆదివారం సాయంత్రం 5గంటలకు తాండూరు మండలంలోని రాజీవ్ నగర్ ఎంఆర్పిఎస్ జెండా నుంచి ఐబీ చౌరస్తా వరకు వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ తో పాటు మాదిగ జాతీపిత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఎంఆర్పిఎస్ మండల ఇంఛార్జి అయిళ్ళ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీకి జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య తో పాటు ఇతర నాయకులు వస్తున్నందున మండలంలోని మాదిగ, ఉప కులాల కుల బాంధవులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని గణేష్ కోరారు.

## లక్ష రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ మార్చి22(వుదయం ప్రతినిధి): ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన సన్నీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి నీ సన్నీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు ప్రారంభం.



సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం మార్చి22(వుదయం ప్రతినిధి): నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కెసిఆర్ నగర్ ఫేజ్ 2 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీలలో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అనుభవజ్ఞులైన వైద్యులతో పాటు సిబ్బంది ప్రతిరోజూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో మరోసారి పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డాక్టర్ మనోహర్, తాజా మాజీ కౌన్సిలర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## GMR ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతం



సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ మార్చి22(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం, మనూరు మండలంలోని డోవూరు లొంగ హనుమాన్ మందిరం వద్ద ఈరోజు GMR ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ గారిలి సూచన మేరకు ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.భక్తులకు సేవలు అందించడమే లక్ష్యంగా GMR ఫౌండేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మారుతి రావు, తులసి రామ్, విట్టల్ రెడ్డి, ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్ సాగర్, తుకారం, ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని భక్తులకు అంబలి పంపిణీ చేశారు.సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయడం GMR ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను చేపడతామని వారు వెల్లడించారు

## ఆర్థిక సహాయం అందజేసిన డా. ర్యాకల శ్రీనివాస్

భువనగిరి, మార్చి22(వుదయం ప్రతినిధి): భువనగిరి మండలంలోని తాజ్పూర్ కి చెందిన ఓరిగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సామజిక వేత్త, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, డా. ర్యాకల శ్రీనివాస్ శనివారం మృతుని కుటుంబం ఇంటికి వెళ్లి పరామర్శించి.. రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.

## నార్లాపూర్ లో ఎమ్మార్పీఎస్ సంబరాలు: చిత్రపటానికి పాలాభిషేకం

జనగామ, మార్చి22(వుదయం ప్రతినిధి): నడికూడా మండలం నర్లాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక్ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నార్లపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాదంలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు




బెల్లంపల్లి, మార్చి22 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ మంచిర్యాల ఆదేశానుసారం, తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామ శివారు లోని వివాదంలో ఉన్న సర్వే నంబర్ 1295లోని పూర్తి విస్తీర్ణం మూడు ఎకరాల అసైన్డ్ భూమిని తహసీల్దార్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మండల టీమ్, శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నందున అట్టి భూమిని ప్రభుత్వ ఆదినంలో తీసుకోవడం జరిగింది. వివరాలకు వెళ్తే తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామ శివారులో పైన పేర్కొన్న భూమి గతంలో కేశెట్టి మల్లమ్మ పేరిట ప్రభుత్వం నుండి అసైన్మెంట్ పట్టా ఇవ్వబడింది. తర్వాత ఇట్టి భూమి తమదని రత్నం తార తమదని ఇరువురు తమదని ప్రజావాణిలో దరఖాస్తు చేసినారు. అదేవిధంగా ఇరువురు మొఖ పై గొడవ పడుచు శాంతి - భద్రతల సమస్య సృష్టిస్తున్నారు. శనివారం తహసీల్దార్ ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మొఖ పై వెళ్లి పరిశీలన చేయగా పైన పేర్కొన్న స్థలము ప్రభుత్వ అసైన్మెంట్ కావడంతో ప్రభుత్వ స్వాధీనం లో తీసుకొని తదుపరి ఉత్తర్వులు వచ్చు వరకు ఎవరుకూడా ఇట్టి స్థలం లో వెళ్ళవద్దని ఇరు వర్గాల వారికి చెప్పారు. అసైన్మెంట్ రూల్స్ ఉల్లంఘన జరిగినందున బెల్లంపల్లి ఆర్డీఓ కు నివేదిక పంపడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ ఎజాజోద్దీన్, సర్వేయర్ హనుమంతు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణపై అవగాహన ర్యాలీ

### మండల విద్యాధికారి రాములు



అలంపూర్ మార్చి 22 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటిని పొదుపుగా ఎలా వాడాలో అని తెలుపుతూ కొత్త బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ నీటిని పొదువుగా వాడుకొని భావి తరాలకు అందించాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. ప్రతి వ్యక్తి ఇంటి పరిసరాలలో ఇంకుడుగుంతను చేసి భూగర్భజలాలు పెంచేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ఆఫీసర్ లక్ష్మన్, తిమ్మప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజినెస్





## సుజుకీ వ్యాగన్-ఆర్ కన్నా తక్కువ ధరకు ఎలక్ట్రిక్ కారు..!

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ కామెట్ కొత్త మోడల్ ను లాంచ్ చేసింది. 2025 ఎంజీ కామెట్ ఈవీ పేరిట సిటీ కారుగా దీనిని ఆవిష్కరించింది. దీనిలో అదనపు సౌకర్యాలు, అత్యాధునిక టెక్నాలజీ, సేఫ్టీ ఫీచర్లను జోడించింది. దీనిలో మరో విషయం ఏమిటంటే ఈ కారు ధర ప్రస్తుతం మార్కెట్లో అత్యధిక సేల్స్ చేసే మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ కన్నా తక్కువ ఉంది. భారతీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు దూసుకుపోతున్నాయి. వాటి ప్రతికూలతలు ఎలా ఉన్నా.. సేల్స్ మాత్రం తగ్గడం లేదు. దీంతో భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వెహికల్స్ దే అన్న ఉద్దేశంతో కంపెనీలు పెద్ద ఎత్తున వాహనాలు లాంచ్ చేస్తున్నాయి. వాటిల్లో ద్విచక్ర వాహనాలు, కార్లు కూడా ఉంటున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విషయానికి వస్తే ఎంజీ బ్రాండ్ నుంచి వచ్చిన కామెట్ కు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. చిన్న కారు అయినప్పటికీ అందులోని ఫీచర్లు కొనుగోలుదారులకు ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కొత్త మోడల్ ను భారతీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. 2025 ఎంజీ కామెట్ ఈవీ లేదా కామెట్ బ్లాక్ స్టార్మ్ పేరిట లాంచ్ చేసింది. ఈ సిటీ కార్ ను మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా, అనువైనదిగా పరిచయం చేసింది. దీని ప్రారంభ ధర రూ. 4.99లక్షలుగా పేర్కొంది. బ్యాటరీ సర్వీస్ ఆప్షన్ ధర కిలోమీటర్ కు రూ. 2.5కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. ఈ కారు మెరుగైన ఇంటీరియర్ డిజైన్, అప్ గ్రేడెడ్ టెక్నాలజీ, అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లతో వస్తోంది. ఈ కారును మీరు రూ. 11,000లను చెల్లించి ఎంజీ డీలర్స్ వద్ద బుక్ చేసుకోవచ్చు. కామెట్ బ్లాక్ స్టార్మ్ ఐదు వేరియంట్లలో కంపెనీ లాంచ్ చేసింది. ఎగ్జిక్యూటివ్, ఎగ్జైట్, ఎగ్జైట్ ఫాస్ట్ చార్జ్, ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ చార్జ్ పేరిట ఐదు మోడళ్లు తీసుకొచ్చింది. ఎగ్జైట్, ఎగ్జైట్ ఫాస్ట్ చార్జ్ వేరియంట్లలో సేఫ్టీ కోసం రియర్ పార్కింగ్ కెమెరా, పవర్ ఫోల్డింగ్ ఓఆర్వీఎంను యాడ్ చేశారు. ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ చార్జ్ వేరియంట్లలో ని క్యాబిన్ లో ప్రీమియం లెదరేట్ సీట్లు, 4 స్పీకర్ ఆడియో సిస్టమ్ ఇచ్చారు. ఫాస్ట్ చార్జింగ్ వెర్షన్లలో 17.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఇది సింగిల్ చార్జ్ పై 230 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.

## మన రూపాయి బలపడుతున్నదా?



ఎన్నాళ్లకెళ్లకు రూపాయి బలపడింది. ఫిబ్రవరి 10న రూపాయి విలువ జీవితకాల కనిష్ట స్థాయి 87.94కి చేరుకుంది. అప్పటి నుండి, ఇది రూ. 1.94 రికవరీని చూసింది. అంటే 2.20 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది. జనవరి నెలలో డాలర్ ఇండెక్స్ 110 స్థాయికి పడిపోయింది. ఇందులో ఇప్పటివరకు 5 నుండి 6 శాతం క్షీణత కనిపించింది. డబ్బు ప్రపంచాన్ని శాసిస్తోందన్నది అక్షర సత్యం. ఒక్కో దేశానికి ఒక్కో కరెన్సీ ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటుంది. మన దేశానికి రూపాయి.. అమెరికాకు డాలర్, రష్యాకు రూబుల్, బ్రిటన్‌కు పౌండ్ వంటివి ఆయా దేశాలకు ప్రధాన కరెన్సీ లుగా ఉన్నాయి. వివిధ దేశాల కరెన్సీలతో పోల్చి చూసినప్పుడు ఒక్కో దేశపు కరెన్సీకి ఒక్కో విలువ ఉంటుంది. సాధారణంగా ప్రపంచ మార్కెట్లకు పెద్దన్న అమెరికాయే కాబట్టి డాలర్‌తో పోల్చి ఆయా దేశాల కరెన్సీ ల విలువను నిర్ధారిస్తూ ఉంటారు. గత కొంతకాలంగా నేల చూపులు చూస్తున్న మన రూపాయి బలపడుతోంది. ఏకంగా రెండేళ్ల గరిష్టానికి చేరుకుంది. గత వారం రోజులుగా ట్రేడింగ్ స్థిరమైన పెరుగుదలను చూపడం ద్వారా రూపాయి రెండు సంవత్సరాలలో అత్యధిక స్థాయికి చేరుకుంది. మెల్ల మెల్లగా డాలర్ గోడ కూలిపోతుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.1.23 పెరిగింది. దీని అర్థం రూపాయి దాదాపు ఒకటిన్నర శాతం పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఈ ఏడాది ఫిబ్రవరి 10న రూపాయి జీవితకాల కనిష్ట స్థాయి 87.94కి చేరుకుంది. అప్పటి నుండి, ఇది రూ. 1.94 రికవరీని చూసింది. అంటే 2.20 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది. జనవరి నెలలో డాలర్ ఇండెక్స్ 110 స్థాయికి పడిపోయింది. ఇందులో ఇప్పటివరకు 5 నుండి 6 శాతం క్షీణత కనిపించింది.

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో పదునైన పెరుగుదల, తాజాగా విదేశీ మూలధన ప్రవాహం కారణంగా శుక్రవారం(మార్చి 21) వరుసగా ఆరో సెషన్‌లో రూపాయి విలువ 36 పైసలు పెరిగింది. U S డాలర్‌తో పోలిస్తే 86 వద్ద ముగిసింది. ఇంటర్‌బ్యాంక్ విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూపాయి 86.26 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత రోజు ట్రేడింగ్‌లో గరిష్టంగా 85.93 కనిష్టంగా 86.30కి చేరుకుంది. సెషన్ ముగింపులో, డాలర్‌తో పోలిస్తే రూపాయి 86 వద్ద ముగిసింది. ఇది మునుపటి ముగింపు కంటే 36 పైసలు పెరిగింది. గురువారం(మార్చి 20) నాడు రూపాయి దాదాపు స్థిరంగా ఉండి 86.36 వద్ద ముగిసింది. ఇది U S డాలర్‌తో పోలిస్తే కేవలం 1 పైసా పెరిగింది. రూపాయి విలువ 123 పైసలు పెరగడం ఇది వరుసగా ఆరో సెషన్.

## భారతీయ తయారీ రంగంలో సంచలనం హిందాల్కో




ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క ప్రధానమైన లోహ వ్యాపార సంస్థ అయిన హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, మెటీరియల్ సరఫరాదారు నుండి ఇంజనీర్డ్ సొల్యూషన్స్ ప్రొవైడర్‌గా పరివర్తన చెందడాన్ని సూచిస్తూ ఒక ఆకర్షణీయమైన కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించింది.

ఈ బ్రాండ్ గుర్తింపును ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ శ్రీ కుమార్ మంగళం బిర్లా పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు మరియు వ్యాపార భాగస్వాముల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ శ్రీ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, "నేడు, హిందాల్కో ఒక చిన్న వ్యాపార సమ్మేళనంగా మారింది, 10 దేశాలలో 52 ప్లాంట్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే విభిన్నమైన అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్నాయి. అప్‌స్ట్రీమ్ మరియు తదుపరి తరం అధిక-ఖచ్చితమైన ఇంజనీరింగ్ ఉత్పత్తులను తీర్చిదిద్దడానికి మేము అల్యూమినియం, రాగి మరియు స్పెషాలిటీ అల్యూమినా వ్యాపారాల కోసం రూ. 45,000 కోట్లను పెట్టుబడి పెట్టనున్నాం" అని అన్నారు. ఆయనే మాట్లాడుతూ హిందాల్కో యొక్క కొత్త గుర్తింపు మార్పుకు ఉత్ప్రేరకంగా, సమస్య పరిష్కారిగా మరియు పరిశ్రమలలో పురోగతికి శక్తినిచ్చే కొత్త పరిష్కారాల సహ-సృష్టికర్తగా మా పాత్రను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సతీష్ పాయ్ మాట్లాడుతూ" కొత్త బ్రాండ్ గుర్తింపు, ఇంజనీరింగ్ బెటర్ ఫ్యూచర్స్, మా ప్రధాన సూత్రాలు : పర్యావరణ పరిరక్షణ , వృత్తాకారత, మన్నిక మరియు ప్రెసిషన్ ఇంజనీరింగ్- లను ప్రతిబింబిస్తుంది.." అని అన్నారు.

## ఆకర్షిస్తున్న హొండా షైన్ 2025 వేరియంట్..



ఇటీవల కాలంలో పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా బైక్స్ వినియోగం పెరిగింది. ముఖ్యంగా ప్రతి ఇంటికి వారి అవసరాలను తీర్చుకోవడానికి బయటకు వెళ్లేలా ఓ బైక్ ఉంటుంది. భారతదేశ జనాభాలో అధిక శాతం మధ్యతరగతి ప్రజలు ఉంటారు. అందువల్ల తక్కువ నిర్వహణ ఖర్చు అయ్యే బడ్జెట్ బైక్స్ కొనుగోలుకు ఆసక్తి చూపుతూ ఉంటారు. హెరీండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా లిమిటెడ్ 2025 హెరీండా షైన్ 100 బైక్‌ను రూ. 68,767 (ఎక్స్- షోరూమ్) ధరతో భారతదేశంలో విడుదల చేసింది, ఈ బైక్ డిజైన్‌తో మెకానికల్ అప్‌డేట్స్‌తో కంపెనీ లాంచ్ చేసింది. కొత్త హెరీండా షైన్-100 పాత మోడల్ కంటే రూ. 1,867 ధర ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా 2025 హెరీండా షైన్ 100 కొత్త కలర్ ఆప్షన్లు, కొత్త బాడీ గ్రాఫిక్స్, అప్ గ్రేడ్ చేసిన ఇంజిన్‌తో పాటు ఇతర అప్‌డేట్స్‌తో ఆకట్టుకుంటుంది. డిజైన్ విషయానికి వస్తే 2025 హెరీండా షైన్-100 కొత్త బ్లాక్ విత్ ఆరెంజ్ కలర్ స్కీమ్‌తో పాటు బ్లాక్ విత్ గోల్డ్ కలర్ స్కీమ్‌లో ఆకర్షిస్తుంది. అలాగే బ్లాక్ విత్ రెడ్, బ్లాక్ విత్ బ్లూ, బ్లాక్ విత్ గ్రే, బ్లాక్ విత్ గ్రీన్ వంటి కలర్ ఆప్షన్స్‌లో కొనుగోలుదారులకు ఈ బైక్ అందుబాటులో ఉంది. హొండా షైన్-100 కలర్స్ విషయంలో అప్‌డేట్ అయినప్పటికీ ప్రాథమిక సీల్ అవుట్ మారలేదు. అయితే హెరీండా కొన్ని చిన్న మార్పులతో డిజైన్‌ను మాత్రం అప్‌డేట్‌చేసింది. కొత్త హెరీండా షైన్-100 హెడ్ల్యాంప్ కౌల్, ఫ్యూయల్ ట్యాంక్, సైడ్ ఫెయిరింగ్ కోసం కొత్త గ్రాఫిక్స్‌ను జోడించింది. అప్‌డేటెడ్ షైన్-100 లో హొండా వింగ్ లోగో లేదు. అయితే సైడ్ ఫెయిరింగ్ మాత్రం గత మోడల్స్‌లో ఉన్న ' షైన్' బ్యాడ్జ్ స్థానంలో 'షైన్-100' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ బైక్ అల్యూమినియం గ్రాబ్ రైల్, సింగిల్-పీస్ సీటుతో వస్తుంది. 2025 హెరీండా షైన్-100 అదే 98.98 సీసీ సింగిల్-సిలిండర్, ఎయిర్-కూల్డ్, ఫ్యూయల్-ఇంజెక్ట్ చేసిన ఇంజిన్ నుంచి శక్తిని పొందుతుంది. హొండా షైన్-100 2025 వేరియంట్‌లో బైక్ ఇంజిన్ ఓబీడీ-2సమ్మతితో వస్తుంది. అలాగే ఫోర్ స్పీడ్ గేర్ బాక్స్‌తో వచ్చే ఇంజిన్ 7,500 ఆర్‌పీఎం వద్ద 7.28 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని, 5,000 ఆర్‌పీఎం వద్ద 8.04 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే 2025 హెరీండా షైన్-100 కాంబి బ్రేకింగ్ సిస్టమ్‌తో వస్తుంది. సస్పెన్షన్ డ్యూటీ కోసం షైన్-100 టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులతో ట్విన్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది.

## కీలక రంగాలలో భారత్ - క్యూబా మధ్య కీలక ఒప్పందం!



దేశ రాజధాని ఢిల్లీలో మార్చి 18న జరిగిన భారత్-క్యూబా వ్యాపార సమావేశం రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, దౌత్య సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. ఇండియన్ ఎకనామిక్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధాలు, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, విద్య, వాణిజ్యం వంటి కీలక రంగాలలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రెండు దేశాల నుండి ఉన్నత స్థాయి అధికారులు, వ్యాపారవేత్తలు, పరిశ్రమ నిపుణులు భేటీ అయ్యారు. వాణిజ్యం, వ్యాపార, ఆరోగ్యం, క్రీడలు, యువజన వ్యవహారాలు, ఉన్నత విద్య, సంస్కృతి, బయోటెక్నాలజీ మరియు ఆయుర్వేదంలో సహకారాన్ని బలోపేతం చేయడానికి క్యూబా ఉప ప్రధాన మంత్రి ఎడ్వర్డో మార్టినెజ్ డియాజ్‌తో ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. దేశ రాజధాని ఢిల్లీలో మార్చి 18న జరిగిన భారత్-క్యూబా వ్యాపార సమావేశం రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, దౌత్య సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. ఇండియన్ ఎకనామిక్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధాలు, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, విద్య, వాణిజ్యం వంటి కీలక రంగాలలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రెండు దేశాల నుండి ఉన్నత స్థాయి అధికారులు, వ్యాపారవేత్తలు,

పరిశ్రమ నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్యూబా ఉప ప్రధాన మంత్రి డాక్టర్ ఎడ్వర్డో మార్టినెజ్ డియాజ్, భారతదేశంలో క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగ్యిలేరా, ఐసిఎల్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సిఎండి, లాటిన్ అమెరికన్ కరేబియన్ కౌన్సిల్‌కు గుడ్‌విల్ రాయబారి అడ్వకేట్ కె.జి. అనిల్ కుమార్ పాల్గొన్నారు. IETO గ్లోబల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్, భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయోటెక్నాలజీ విభాగం నుండి డాక్టర్ సంజయ్ మిశ్రా కూడా హాజరయ్యారు. క్యూబా సైన్స్ అండ్ బయోటెక్నాలజీ మంత్రిత్వ శాఖ నుండి సీనియర్ అధికారులతో పాటు ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పర్యాటకం, ఇంధన రంగాలకు చెందిన కీలక ప్రతినిధులను కూడా ఈ సమావేశంలో భాగమయ్యారు.

భారత్, క్యూబా మధ్య చారిత్రక బంధాలను, ఆర్థిక సహకారం కోసం అపారమైన సామర్థ్యాన్ని దశాబ్దాలుగా పంచుకుంటున్నట్లు క్యూబా ఉప ప్రధాన మంత్రి ఎడ్వర్డో మార్టినెజ్ డియాజ్ స్పష్టం చేశారు. క్యూబా -

భారతదేశం అవసరమైన సమయాల్లో ఒకదానికొకటి అండగా నిలిచాయన్నారు. రెండు దేశాలు పురోగతి, స్థిరత్వం, సమగ్ర అభివృద్ధి దార్శనికతను పంచుకుంటాయన్న ఆయన, ఈ సమావేశం అత్యంత ముఖ్యమైన రంగాలలో - ఆరోగ్య సంరక్షణ, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యంలో బలమైన సహకారం వైపు ఒక అడుగు అన్నారు. క్యూబాలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి భారత్ సాంకేతికత, పెట్టుబడి బలాలను ఉపయోగించుకోవాలని ఎదురుచూస్తున్నామని ఎడ్వర్డో ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ఆర్థిక వాణిజ్య సంస్థ, వివిధ పరిశ్రమల వాటాదారుల మద్దతుతో, వ్యాపార సహకారం కొత్త శకాన్ని నాంది పలకాలన్నారు. ఔషధాల నుండి వాణిజ్యం వరకు, అవకాశాలు అపారమైనవి. ఈ చొరవలను ఫలవంతం చేయడానికి కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రూ.1,000 కోట్ల వ్యాపారం లక్ష్యం




వచ్చే రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో రూ.1,000 కోట్ల వ్యాపారం లక్ష్యంగా పెట్టుకున్నామని గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్‌కు చెందిన గోద్రేజ్ జెర్సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భూపేంద్ర సూరీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ పలు ఉత్పత్తులను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎపి, తెలంగాణలో రూ.650 ఆదాయాన్ని కలిగి ఉన్నామన్నారు. ఇక్కడి మార్కెట్‌లో విస్తరణకు 3ఎక్స్3 ఎత్తుగడలను అవలభించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా బాదం మిల్క్, పనీర్, పెరుగు వాల్యూయేడెడ్ ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. రెండేళ్లలో బాదం మిల్క్ విభాగం నుంచి రూ.100 కోట్ల రెవెన్యూ అంచనా వేస్తున్నామన్నారు. తమ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, నాగ్‌పూర్, మహారాష్ట్రలో కార్యకలాపాలను కలిగి ఉండగా.. ఎనిమిది డైరీ ప్లాంట్లు సహా ఒంగోల్‌లో ఒక్క పాల పౌడర్ ప్లాంట్‌ను కలిగి ఉన్నామన్నారు. ఆంధ్ర, తెలంగాణలో వచ్చే 12 నెలల్లో మా పంపిణీ నెట్‌వర్క్‌ను 20,000 అవుట్‌లెట్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గోద్రేజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శంతను రాజ్ తెలిపారు.

# జాతీయం - అంతర్జాతీయం

## జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. అలహాబాద్ హైకోర్టుకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బదలీకి ఆయన అధికార నివాసంలో భారీ ఎత్తున నగదు స్వాధీనం ఉదంతంతో సంబంధం లేదని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది.

నిర్దేశిత నిబంధనల ప్రకారం ఈ వ్యవహారంపై అంతర్గత దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు, బదలీ నిర్ణయాన్ని ప్రస్తుత దర్యాప్తుతో నిమిత్తం లేకుండా తీసుకున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరించింది. 'జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో ఘటనకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని, వదంతులను వ్యాప్తి చేస్తున్నారు' అని సుప్రీం కోర్టు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. నగదు దొరకడానికి ఆయన బదలీతో ముడిపెడుతున్న ఊహాగానాలను కోర్టు ఖండించింది. ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని, ఆధారాలను సేకరించి ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇప్పటికే అంతర్గత దర్యాప్తు ప్రారంభించారని కూడా సుప్రీం కోర్టు తెలియజేసింది. ఆ దర్యాప్తు నివేదికను భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)కి అందజేయనున్నారు. సిజెఐ, అత్యంత సీనియర్ న్యాయమూర్తులు నలుగురితో కూడిన సుప్రీం కోర్టు కొలీజియం జస్టిస్ వర్మ బదలీకి సిఫార్సు చేసింది. తరువాత సుప్రీం కోర్టు కన్సల్టీ జడ్జీలు, సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు, జస్టిస్ వర్మకు లేఖలు పంపారు. వారి స్పందనలను ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. అటుపిమ్మట కొలీజియం ఈ అంశంపై తీర్మానం ఆమోదిస్తుంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు.



## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

జకర్తా : ఇండోనేషియాలోని లెవొటబి లకి అగ్నిపర్వతం శుక్రవారం మూడుసార్లు బద్దలైంది. దీంతో దాదాపు 8వేల మీటర్ల (26,200 అడుగులు) ఎత్తున బూడిద చిమ్మింది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధికారులు వెంటనే అగ్నిపర్వతం చుట్టుపక్కల 8కిలోమీటర్ల మేరా ప్రమాదకర ప్రాంతంగా ప్రకటించి తగు చర్యలు తీసుకున్నారు. తూర్పు నుసా తెంగ్గర ప్రావిన్స్‌లో ఫ్లోర్స్‌దీవిలో గల ఈ అగ్నిపర్వతం గత వారం రోజులుగా క్రియాశీలంగా వుంది. గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారు జాములోగా మూడుసార్లు బద్దలైంది. ఈ కారణంగా ఆస్ట్రేలియా, బాలి మధ్య పలు విమానాలు రద్దయ్యాయి. బాలికి వచ్చే పలు అంతర్జాతీయ, దేశీయ విమానాలు ఆలస్యమవుతున్నాయి. గత నవంబరులో కూడా ఈ అగ్నిపర్వతం ఇలాగే లావాను చిమ్మింది ఆ ప్రమాదంలో 9మంది మరణించగా, పలువురు గాయపడ్డారు.

## నమీబియాకు తొలి మహిళా అధ్యక్షురాలుగా నంది



విండ్‌హెూక్ : ఆఫ్రికాలోని ఎడారి దేశం నమీబియాకు తొలి మహిళా అధ్యక్షురాలుగా నంది నదైత్వాహ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే తన ప్రాధాన్యత అని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కనీసం ఐదు లక్షల ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకోసం కనీసం ఐదు బిలియన్ డాలర్లు అవసరమవుతాయని తెలిపారు. వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, సృజనాత్మకత, క్రీడా రంగంలో ఈ ఉద్యోగాలు సృష్టించబడతాయని చెప్పారు. నవంబర్ ఎన్నికల్లో నంది పార్టీ సౌత్‌వెస్ట్ ఆఫ్రికా పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఎస్‌డబ్ల్యూఎపిఒ) 58 శాతం ఓట్లతో విజయం సాధించింది. దీంతో నంగోలో మ్బుంబా అధ్యక్షుడిగా, నంది ఉపాధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాదితో నమీబియాకు స్వాతంత్ర్యం వచ్చి 35 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో మహిళను అధ్యక్షురాలుగా నియమించాలని ఎస్‌డబ్ల్యూఎపిఒ నిర్ణయం తీసుకుంది. దీంతో నంది నదైత్వాహ అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. నమీబియా ప్రపంచంలోనే ప్రముఖ యురేనియం ఉత్పత్తిదారుగా ఉంది. వజ్రాలు, సహజవాయువు, చమురు నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నాయి. 1990లో దక్షిణాఫ్రికా నుంచి స్వాతంత్ర్యం పొందింది.

## జాతీయ ఉద్యమంగా మారిన పునర్విభజన..



చెన్నై : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం లోని బీజేపీకి, పలు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మార్చి 22 న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరవుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ , పంజాబ్ నాయకులకు నా హృదయ పూర్వక స్వాగతం . మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒకమైలు రాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు, రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై బీజేపీ తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడు లోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది. " అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈ నెల 5 న స్టాలిన్ నేతృత్వం లో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను వ్యతిరేకిస్తున్నట్టు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంట్ సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈ నెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు.

## విద్యా శాఖను రద్దు చేసిన ట్రంప్



వాషింగ్టన్ : విద్యా శాఖను రద్దు చేస్తున్న ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం సంతకాలు చేశారు. తద్వారా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫెడరల్ విద్యా శాఖను మూసివేసి, రాష్ట్రాలకు, స్థానిక కమ్యూనిటీలకు తిరిగి అధికారాలను అప్పగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి లిండా మెక్‌మహన్ ఈ సందర్భంగా చెప్పారు. చట్టం అనుమతించిన మేరా అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మొత్తంగా ఒక శాఖను రద్దు చేయడమంటే ఆషామాషీ వ్యవహారం కాదని, దీనికి కాంగ్రెస్ అనుమతి కావాల్సి వుంటుందని ఆమె పేర్కొన్నారు. జనవరిలో ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తొలినాళ్ళలోనే విద్యా శాఖ సిబ్బందిని సగానికి సగం తగ్గించేశారు. విద్యా శాఖ కార్యకలాపాలను కూడా ప్రక్షాళన చేశారు. డజన్ల సంఖ్యలో కాంట్రాక్టులను ట్రంప్ సలహాదారు మస్క్ రద్దు చేశారు. అవన్నీ వృథా ఖర్చులని వ్యాఖ్యానించారు. 1979లో ఏర్పడిన ఈ విద్యా శాఖ ప్రధానంగా తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు సాయపడేందుకు, విద్యార్థులకు రుణాలు అందించే కార్యక్రమాలను చూస్తుంది. కాలేజీలు, పాఠశాలలకు ఫెడరల్ ప్రభుత్వం నుండి అందే నిధులే ఇక్కడ కీలక పాత్ర పోషిస్తున్నాయి. క్లిష్టమైన జాతి సిద్ధాంతాలు, లింగ మార్పిడి, ఇతర అనుచితమైన వర్ణ, లైంగిక, రాజకీయ వైఖరులను ప్రోత్సహించే ఈ కాలేజీలు, స్కూళ్ళకు ఇక నిధులు అందించరాదని ట్రంప్ ప్రతిన చేశారు. కాగా మన పిల్లలను దోచుకుంటున్నారని హక్కుల కార్యకర్తలు, డెమోక్రాట్ సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ట్రంప్ ఈ చర్యను పూర్తిగా అమలుపరచలేరని, వంద సీట్లు గల సెనెట్‌లో కనీసం 60మంది మద్దతు అవసరమవుతుందని విమర్శకులు పేర్కొంటున్నారు.

## గాజా పై దాడులు ముమ్మరం చేసిన ఇజ్రాయిల్



గాజా పై ఇజ్రాయిల్ దాడులు ముమ్మరం చేసింది, హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారిని రక్షించేందుకు, ఒకపక్క వైమానిక దాడులతో పాటు, సముద్ర మార్గం నుంచి, భూ మార్గం నుంచిఇజ్రాయిల్ ముప్పేట దాడికి దిగింది. పాలస్తీనా లో హమాస్ అధీనంలో ఉన్న మరిన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలని సైన్యానికి కీలక ఆదేశాలు జారీ చేసింది.హమాస్ పై ఇజ్రాయిల్ మళ్లీ చేపట్టిన సైనిక చర్యకు అమెరికా అన్ని విధాలా మద్దతు ఇస్తోంది.హమాస్ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయిల్ పౌరులను వెంటనే విడుదల చేయని పక్షంలో గాజాలోని మరిన్ని పట్టణాలను ఆక్రమించుకోవాలని ఇజ్రాయిల్ రక్షణ శాఖ మంత్రి ఇజ్రేల్ కట్జ్ సైన్యాన్నిఆదేశించారు. అక్కడి నుంచి పాలస్తీనియన్లను ఖాళీ చేయించి ఆ ప్రాంతాలను శాశ్వతంగా స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు.దాదాపు రెండు నెలల పాటు కాల్పుల విరమణ ముగియడం తో ఇజ్రాయిల్ త్రివిధ దళాలు ముమ్మరంగా చేపట్టిన ముప్పేట దాడితోకకావికలైన పాలస్తీనియన్లు ప్రాణాలు రక్షించు కొనేందుకు ఇతర ప్రాంతాలకు పారిపోతున్నారు. గాజా పై ఇజ్రాయిల్ మంగళవారం నాడు విమానాలద్వారా బాంబులవర్షం కురిపించడంతో 400 మందికి పైగా పాలస్తీనియన్లు చనిపోయారు.
ఆ తర్వాత జరిగిన దాడిలో మరో 85 మంది చనిపోయారు. కాల్పుల విరమణ ముగిసినప్పటి నుంచీ ఇప్పటివరకూ 592 మంది పాలస్తీనియన్లు మరణించారు.హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారిని రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్ కు ఉందని, హమాస్ తమవద్ద బందీలుగా ఉన్న వారందరినీ స్వేచ్ఛగా విడిచి పెట్టి ఉంటే,
ఇజ్రాయిల్ కాల్పుల విరమణను పొడిగించేదని, కానీ, హమాస్ అందుకు అంగీకరించకుండా వారు యుద్ధాన్నే కోరుకున్నారని అమెరికా నేషనల్ సెక్యూరిటీ సలహాదారు మైకె విల్ట్ జ్ పేర్కొన్నారు.

## కర్నాటక అసెంబ్లీలో 18 మంది బిజెపి ఎమ్మెల్యేల సస్పెన్షన



బెంగళూరు : కర్నాటక శాసనసభలో స్పీకర్ యుటి ఖాదర్ పట్ల 'గౌరవం చూపనందుకు' 18 మంది బిజెపి ఎంఎల్ఎలను ఆరు నెలల పాటు శాసనసభలో నుంచి శుక్రవారం సస్పెండ్ చేశారు. రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ ప్రతిపాదించిన సస్పెన్షన్ తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. అసెంబ్లీ బడ్జెట్ సెషన్ చివరి రోజు శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రతిపక్ష బిజెపి ఎంఎల్ఎలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్పీకర్ ఖాదర్ ఆసనం ఉన్న వేదికపైకి శాసనసభ్యులు ఎక్కి ఆయనపైకి కాగితాలు విసరివేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కేటాయింపుపై ఆగ్రహించిన ప్రతిపక్షం నిరసనకు దిగింది. అంతకుముందు బడ్జెట్‌పై చర్చకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తుండగానే బిజెపి సభ్యులు ప్రభుత్వం ఒక మంత్రిని 'హనీ ట్రాప్'లో ఇరికించే యత్నం చేసిందని ఆరోపిస్తూ సభ మధ్యంలోకి వెళ్లి నిరసన ప్రదర్శన నిర్వహించి, ఈ వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. సస్పెండైన ఎంఎల్ఎలలో బిజెపి చీఫ్ విప్ దొడ్డన్న గౌడ పాటిల్, సిఎన్ అశ్వథ్ నారాయణ్, ఎస్ఆర్ విశ్వనాథ్, బిఎ బసవరాజు, ఎంఆర్ పాటిల్, చన్నబసప్ప, బి సురేష్ గౌడ, ఉమానాథ్ కొటియన్, శరణు సలాగర్, డాక్టర్ శైలేంద్ర బెల్లదలె, సికె రామమూర్తి, యశ్‌పాల్ సువర్ణ, బిపి హరీష్, భరత్ శెట్టి, ధీరజ్ మునిరాజు, చంద్రు లమని, మునిరత్న, బసవరాజ్ మట్టిమూడ్ ఉన్నారు. ఖాదర్ సస్పెన్షన్ ఉత్తర్వు చదువుతూ, 'ఈ సంఘటన మమ్మల్ని ఎంతగానో నొప్పించింది. బాధాకరం, ఈ సీటు కేవలం సభాపతి స్థానం కాదు. ఇది ప్రజాస్వామ్యం, సత్యం, న్యాయం ప్రతీక. ఈ పీఠం నుంచి మాట్లడడం గర్వకారణం. ప్రతి సభ్యుడు ఈ స్థానం గౌరవాన్ని, పవిత్రతను కాపాడాలి.

## ఉక్రెయిన్ ఇంధన వనరులపై మేం దాడులు చేయలేదు:



మాస్కో: రష్యాఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు చర్చల్లో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల పాటు దాడులు నిలిపివేసేలా అమెరికా, రష్యాల మధ్య అంగీకారం కుదిరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒప్పందం ఉల్లంఘనకు గురైందంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల చేసిన ఆరోపణల్లో నిజం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఓ రష్యన్ ఇంధన కేంద్రం రాత్రి సమయంలో దగ్ధమైందని, దీనిని చూపించి కీవ్ లోని ఇంధన వనరులపై దాడులు చేస్తున్నామని జెలెన్‌స్కీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ మాటలను ఎంతవరకు నమ్మవచ్చో దీని ద్వారా తెలుసుకోవాలని ప్రపంచ దేశాలను ఆయన కోరారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ , రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్‌లో జరిపిన చర్చల్లో యుద్ధాన్ని విరమింప చేయడంలో భాగంగా ఇంధన, మౌలిక సదుపాయాలపై నెలరోజుల పాటు దాడులు నిలిపేలా చూడాలని అమెరికా, రష్యా ఒప్పందం చేసుకున్నాయి. దీనికి ముందుగా ఈ రెండు రంగాల వరకు దాడులు ఆపాలని ట్రంప్ సూచించారు. దీనికి పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్లసముద్రంలో దాడుల విరమణకు, ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

## మా జోలికొస్తే అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగులుతుంది



టెహ్రాన్ :యెమెన్ లోని హూతీలపై అమెరికా భీకర స్థాయిలో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హూతీ తిరుగుబాటు దారుల చర్యలకు ఇరాన్‌తో ముడిపెడుతూ , తదుపరి దాడులకు పాల్పడితే టెహ్రాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలపై తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. యెమెన్‌కు చెందిన హూతీలు తాము చెప్తే దాడులకు పాల్పడలేదని, ఆ విషయంలో వారికి సొంత కారణాలు ఉన్నాయని పేర్కొన్నారు. తాము ఎప్పుడూ ఎవరితోనూ ఘర్షణలు ప్రారంభించలేదని, అలా అని ఎవరైనా తమ జోలికి వస్తే మాత్రం ఊరుకోమని అన్నారు. సంబంధం లేని విషయాల్లో టెహ్రాన్‌పై అనవసర ఆరోపణలు చేస్తే అమెరికాకు గట్టి దెబ్బ తగులుతుందని హెచ్చరించారు. ఇటీవల హూతీలపై అమెరికా దాడులు చేస్తోంది. హూతీల ప్రతి కదలికలను ఇరాన్ నిర్దేశిస్తోందని, ఆయుధాలు, నగదు , అత్యాధునిక సైనికసామగ్రితోపాటు నిఘా సమాచారాన్ని పంచుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య ,నౌకాదళ నౌకలను ఏ ఉగ్రవాద దళమూ ఆపలేదని అన్నారు.

## గాజాలో మరింత భూభాగం ఆక్రమించండి

ఇజ్రాయెల్ : గాజా లోని మరింత భూభాగాన్ని ఆక్రమించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్)ను దేశ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఆదేశించారు. మరింత మంది బందీలను విడుదల చేసేందుకు హమాస్ నిరాకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఓ ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. గాజా పట్టీలోని అదనపు ప్రదేశాలను ఆక్రమించాలని కాట్జ్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఇప్పటికే పాలస్తీనా పౌరులు ఉన్న ప్రదేశాలను ఖాళీ చేయాలని ఐడీఎఫ్ బలగాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. "ఐడీఎఫ్ బలగాలు, ఇజ్రాయెల్ ప్రజలను రక్షించేందుకు గాజాలో సెక్యూరిటీ జోన్లను విస్తరించండి.న బందీలను విడుదల చేసేందుకు హమాస్ జాప్యం చేసేకొద్దీ, మరింత భూమిని కోల్పోతుంటుంది. దానిని ఇజ్రాయెల్‌లో విలీనం చేసుకొంటుంది " అని కాట్జ్ ఆదేశాల్లో పేర్కొన్నారు. బుధవారం రాత్రి నుంచి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. 133 మందికి గాయాలయ్యాయి.

# చక్కని ఆరోగ్యం

## బంగాళదుంపలు తింటున్నారా..?



బంగాళదుంపలు రుచికరంగా ఉండటంతో చాలా మంది ఎక్కువగా తినడానికి ఇష్టపడుతారు. అయితే ఇవి అధికంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, బరువు అధికంగా పెరగడం, జీర్ణకోశ సమస్యలు, రక్తపోటు పెరుగుదల వంటి సమస్యలు ఎదురవుతాయి. బంగాళదుంపలతో చేసిన వంటకాలు చాలా మందికి ఇష్టం. ఇవి రుచికరంగా ఉండటంతో పాటు శరీరానికి శక్తిని అందిస్తాయి. అయితే బంగాళదుంపలను ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. మితిమీరిన ఆహారపు అలవాట్ల వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. బంగాళదుంపల్లో అధికంగా కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి శరీరంలో గ్లూకోజ్‌గా మారి శక్తిని అందిస్తాయి. అయితే అధిక మోతాదులో బంగాళదుంపలు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు లేదా ప్రీ-డయాబెటిక్ పరిస్థితుల్లో ఉన్నవారు బంగాళదుంపలను నియంత్రిత పరిమాణంలో మాత్రమే తీసుకోవడం అవసరం. బంగాళదుంపలలో ఎక్కువ శాతం కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి అధికంగా తీసుకుంటే శరీరంలో కొవ్వుగా నిల్వ అవుతూ బరువు పెరిగే అవకాశాన్ని పెంచుతుంది. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు ఎక్కువగా బంగాళదుంపలను తీసుకోవడం మంచిది కాదు. దీన్ని తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకుంటే మంచిది. బంగాళదుంపలో పిండి పదార్థం అధికంగా ఉండటం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అధికంగా తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు బంగాళదుంపలను తక్కువగా తీసుకోవడం ఉత్తమం. గ్యాస్ సమస్య ఉన్నవారు వీటిని పూర్తిగా మానేయడం మంచిది. బంగాళదుంపలను అధికంగా తినడం వల్ల రక్తపోటు స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. బంగాళదుంపలలో సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, వీటిని ఎక్కువగా ప్రాసెస్డ్ ఫుడ్ లేదా వేయించిన రూపంలో తీసుకుంటే రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారు బంగాళదుంపల వినియోగాన్ని నియంత్రించుకోవడం అవసరం. బంగాళదుంపలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా శరీరంలోని ఇన్సులిన్ ఉత్పత్తి పెరిగి కొందరికి ఇన్సులిన్ రెసిస్టెన్స్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుంది. ఇది ప్రీ-డయాబెటిక్ స్థితికి దారితీస్తుంది. బంగాళదుంపలు శరీరానికి శక్తిని అందించే మంచి ఆహార పదార్థమే. అయితే వాటిని అధికంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చు. మధుమేహం, అధిక బరువు, జీర్ణకోశ సమస్యలు, రక్తపోటు వంటి సమస్యలతో బాధపడుతున్నవారు వీటిని నియంత్రిత పరిమాణంలో మాత్రమే తీసుకోవడం మంచిది. ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం సమతుల్యమైన ఆహారాన్ని ఎంచుకోవడం ఎంతో అవసరం.



## బరువు తగ్గాలనుకుంటున్నారా..?

బరువు తగ్గాలనుకునే వారు సరైన ఆహారాన్ని ఎంచుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మధ్యాహ్నం అన్నం తినకపోతే శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గిపోతాయని అనుకుంటారు. కానీ తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్ కలిగిన ఆహారాన్ని తీసుకుంటే ఆకలి తగ్గి బరువు తగ్గే ప్రయత్నానికి సులభతరం అవుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి సరైన ఆహారాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మధ్యాహ్నం అన్నం తినకపోతే శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గిపోతాయని చాలా మంది భావిస్తారు. కానీ కొంత తక్కువ క్యాలరీలు, అధిక ఫైబర్ కలిగిన ఆహారాన్ని ఎంపిక చేసుకుంటే ఆకలి తక్కువగా ఉండి, బరువు తగ్గే ప్రయత్నాన్ని సులభతరం చేసుకోవచ్చు.

ఉప్మా: ఉప్మా తక్కువ క్యాలరీలతో ఉండటమే కాకుండా అధికంగా ఫైబర్‌ను అందిస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ వేగంగా జరిగి కొవ్వు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు తగ్గే ప్రాసెస్‌లో ఉన్నవారు ఉప్మాను కూరగాయలతో కలిపి తింటే ఆరోగ్యకరంగా ఉంటుంది. ఇది శరీరానికి తగిన శక్తిని అందించడంతో పాటు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.

బ్రౌన్ రైస్: బ్రౌన్ రైస్‌లో ఉండే అధిక ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. ఇది తెల్ల బియ్యంతో పోలిస్తే ఎక్కువ పోషకాలు కలిగి ఉంటుంది. ప్రాసెస్డ్ ఫుడ్‌లకు బదులుగా బ్రౌన్ రైస్‌ను ఎంపిక చేసుకోవడం వల్ల బరువు తగ్గడం సులభమవుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలను కలిగి ఉండటంతో పాటు మధుమేహం ఉన్నవారికి కూడా మంచిది.

బార్లీ: బార్లీలో అధికంగా ఫైబర్, ప్రోటీన్ ఉంటాయి. ఇది పొట్ట నిండిన అనుభూతిని కలిగించి ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తుంది. బరువు తగ్గేందుకు బార్లీ ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని సూప్, ఉప్మా, రైస్ బదులుగా తీసుకోవచ్చు. ఇది డైజెస్టివ్ సిస్టమ్‌ను మెరుగుపరచడంతో పాటు, టాక్సిన్స్‌ను శరీరం నుంచి బయటికి పంపిస్తుంది.

ఓట్స్: ఒక కప్పు ఓట్స్‌లో 7.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి శరీరంలోని కొవ్వును కరిగించేందుకు ఉపయోగపడుతుంది. ఓట్స్ తినడం వల్ల బరువు నియంత్రణ సులభంగా ఉంటుంది. పాలలో మరిగించి తాగినా కూరగాయలతో కలిపి ఉప్మాలా తయారు చేసుకున్నా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పాలకూర సూప్: పాలకూర సూప్ చాలా తక్కువ క్యాలరీలతో ఉంటుంది. అధికంగా ఫైబర్, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు కలిగి ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారు దీనిని మధ్యాహ్న భోజనానికి బదులుగా తీసుకుంటే పొట్ట నిండిన అనుభూతి కలుగుతుంది. పైగా ఇది జీర్ణక్రియను మెరుగుపరచి శరీరంలోని కొవ్వును కరిగించేందుకు సహాయపడుతుంది. రుచిని మెరుగుపర్చడానికి కొద్దిగా మిరియాల పొడి, జీలకర్ర వేసుకోవచ్చు. బ్రోకోలీ రైస్: వైట్ రైస్ తినడం వల్ల అధిక కార్బోహైడ్రేట్లు శరీరంలో నిల్వ ఉండి కొవ్వుగా మారతాయి. వాటిని తగ్గించాలంటే బ్రోకోలీ రైస్‌ను ఎంపిక చేసుకోవడం ఉత్తమం. బ్రోకోలీ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో పాటు తక్కువ క్యాలరీలు కలిగి ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రోకోలీ రైస్‌ను మసాలాలు, కూరగాయలతో కలిపి తింటే మరింత రుచిగా ఉంటుంది.

## పిండి కలిపి ఫ్రిడ్జ్‌లో వదిలేస్తున్నారా..

చాలా భారతీయ ఇళ్లలో పిండిని ముందుగానే తడిపి దాన్ని ఫ్రిడ్జ్ లో పెడుతుంటారు. మళ్లీ సమయం ఉన్నప్పుడు దాంతోనే పూరీలు, చపాతీలు చేసుకుంటారు. అంతకు ముందు లేని ఈ అలవాటు ఫ్రిడ్జ్ లు వచ్చిన తర్వాతే ఎక్కువగా కనపడుతోంది. కానీ ఇలా పిండిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం సర్వసాధారణంగా మారిపోయింది. నిజానికి, ఇది సమయాన్ని ఆదా చేస్తుంది, ముఖ్యంగా ఉదయం అందరూ స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే బిజీలో ఉన్నప్పుడు పని తగ్గిస్తుంది కూడా. మీరు కూడా సమయం ఆదా చేయడానికి పిండిని తడిపి ఫ్రిజ్‌లో ఉంచుతారా? లేదా ఉదయం లేదా సాయంత్రం రోటీ చేయడానికి పిండిని తడిపితే అది పూర్తిగా అయిపోకుండా, అది వృథా కాకుండా ఉండటానికి, అదనంగా ఉన్న పిండిని ఫ్రిజ్‌లో ఉంచుతున్నారా..



తర్వాత అవసరమైనప్పుడల్లా వాడేస్తున్నారా? మీ ఇళ్లలో మీ చుట్టుపక్కల ఇళ్లలో ఇది జరుగుతుంటే, ఇప్పుడే అప్రమత్తంగా ఉండండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన పిండిలో మైకోటాక్సిన్ల వంటి హానికరమైన అంశాలు పెరుగుతాయి, ఇది తిన్న తర్వాత ఆమ్లత్వం మరియు కడుపు నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే, పిండిని ఎక్కువసేపు రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం వల్ల దాని తాజాదనం మరియు అవసరమైన పోషకాలు పోతాయి. రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువసేపు ఉంచిన పిండిని తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం కూడా పెరుగుతుంది.

దీని వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. పిండి చాలా కాలం నుండి నిల్వ ఉంచబడి ఉంటే దాని రంగు నల్లగా మారితే అది చెడిపోయిందని సంకేతం. అటువంటి పిండితో రోటీ తయారు చేయడం ఆరోగ్యానికి హానికరం. పిండిని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల ఫ్రిజ్‌లోని హానికరమైన వాయువులు దానిలోకి ప్రవేశిస్తాయి. అటువంటి పరిస్థితిలో, ఈ పిండితో చేసిన బ్రెడ్ తినడం ద్వారా మీరు అనారోగ్యానికి గురవుతారు. పాత పిండితో చేసిన బ్రెడ్ తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది మరియు రోగనిరోధక శక్తి కూడా బలహీనపడుతుంది. పిండిని పిసికిన తర్వాత, వెంటనే వాడండి. ఎందుకంటే ఒక గంట తర్వాత దానిలో రసాయన మార్పులు ప్రారంభమవుతాయి. మీరు పాత రోటీ లేదా పరాఠాను సేవ్ చేసి తింటే, అది మీ ఆరోగ్యానికి హానికరం.

## రాగి పాత్రల్లో దాగిన రహస్యం..

రాగి లోహం యాంటీమైక్రోబయల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇది నీటిలోని హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లను చంపడంలో సహాయపడుతుంది. నీటిని నిల్వ చేయడానికి రాగి పాత్రలు గొప్ప ఎంపిక ఎందుకంటే అవి నీటిని సురక్షితంగా మలినాలు లేకుండా ఉంచడంలో సహాయపడతాయి. రాగికి శోథ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని కనుగొన్నారు. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు త్రాగటం వల్ల శరీరంపై అనేక రకాల సానుకూల ప్రభావాలు ఉంటాయని నమ్ముతారు. పూర్వకాలంలో మన పూర్వీకులు మట్టి కుండలలో నీరు త్రాగేవారు. ఇది శరీరాన్ని ఎల్లప్పుడూ చల్లగా ఉంచడానికి సహాయపడుతుంది. తర్వాత ఆ స్థానాన్ని రాగి పాత్రలు భర్తీ చేశాయి. ఇప్పుడు చాలా మంది ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగుతున్నారు. కానీ ఇటీవలి కాలంలో, రాగి పాత్రల వాడకం బాగా పెరిగింది. ఇందులో నీటిని తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అందరిలో అవగాహన పెరగడంతో ఎక్కడ చూసినా వీటిని తెగ వాడేస్తున్నారు. రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాగి కడుపు కండరాల సంకోచాన్ని ప్రేరేపించడంలో సహాయపడుతుంది, ఇది జీర్ణ ప్రక్రియకు సహాయపడుతుంది. అదనంగా, రాగి శరీరాన్ని



నిర్విషీకరణ చేయడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉందని అంటారు. ఇది ఆహారం నుండి పోషకాలను బాగా గ్రహించడానికి వీలు కల్పిస్తుంది. రాగి ఒక ముఖ్యమైన ఖనిజం. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రాగి పాత్రలో నీరు త్రాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది, దీనివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు వ్యాధులకు నిరోధకతను పెంచుతుంది. రాగికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయని కూడా అంటారు, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడుతుంది. రాగి పాత్రలో నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గవచ్చు. జీవక్రియలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న థైరాయిడ్ గ్రంథిని నియంత్రించడంలో రాగి సహాయపడుతుంది. రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు త్రాగడం వల్ల మీ థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గించే వారికి బాగా పనిచేస్తుంది. రాగికి వృద్ధాప్య వ్యతిరేక లక్షణాలు ఉన్నాయని అంటారు. అందుకే ఇది చర్మ సంరక్షణ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన ఎంపిక. రాగి పాత్ర నుండి నీరు త్రాగడం వల్ల ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది, ఎందుకంటే రాగి కొల్లాజెన్ ఎలాస్టిన్ ఉత్పత్తిని ప్రేరేపించడంలో సహాయపడుతుంది. ఇది గీతలు, ముడతలు రాకుండా రూపాన్ని చక్కగా ఉంచడంలో సహాయపడుతుంది. మీకు మరింత యవ్వనమైన చర్మాన్ని ఇస్తుంది.

## మధుమేహ రోగులకు చేదు దోసకాయ మంచిదా?



మధుమేహ రోగులు దీనిని అనేక విధాలుగా తినవచ్చు. అత్యంత ప్రాచుర్యం పొందిన మార్గం దోసకాయ రసం. ఇది ఉదయం ఖాళీ కడుపుతో తాగడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దీనితో పాటు, దీనిని కూరగా కూడా తినవచ్చు, గ్రిల్ చేయవచ్చు లేదా సూప్‌లో చేర్చవచ్చు. అయితే, మీరు దానిని సమతుల్య పరిమాణంలో తీసుకోవాలి. సాధారణంగా మధుమేహ రోగులు చాలా విషయాలలో నిర్లక్ష్యంగా ఉంటారు. ముఖ్యంగా ఆహారం తీసుకోవడంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వారు ప్రతిదీ సమతుల్య పరిమాణంలో తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారిలో చాలా మందికి కొన్ని ఆహార పదార్థాలు తినొచ్చా? లేదా అనే సందేహం ఉంటుంది. వీటిలో ఒకటి చేదు దోసకాయ. చేదు దోసకాయ మధుమేహ రోగులకు మంచిదా కాదా అనే ప్రశ్న చాలా మందికి ఉంటుంది. డయాబెటిస్ రోగులకు దోసకాయ ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో డాక్టర్ మేధ్వీ గౌతమ్ చెప్పారు. దోసకాయ చేదుగా ఉందా లేదా అనేది ముఖ్యం కాదు, కానీ అది డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే కొన్ని సహజ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. అలాగే దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు దీన్ని తినవచ్చు. రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది: చేదు దోసకాయలో చరాంటిన్, పాలీపెప్టైడ్-పి అనే సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు సహజంగా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా అవి ఇన్సులిన్ లాగా పనిచేస్తాయి. రక్తంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రిస్తాయి. గ్లూకోజ్ జీవక్రియను మెరుగుపరుస్తుంది: దోసకాయలో ఉండే సమ్మేళనాలు శరీరం గ్లూకోజ్ జీవక్రియను మెరుగుపరుస్తాయి. దీని అర్థం మనం ఏ కార్బోహైడ్రేట్ తిన్నా, అది సరిగ్గా విచ్ఛిన్నమై శక్తిగా మారుతుంది. అదనపు చక్కెర రక్తంలో పేరుకుపోదు. డయాబెటిస్ రోగులు గుండె, మూత్రపిండాలు, కళ్ళకు సంబంధించిన అనేక సమస్యలతో బాధపడవచ్చు. దోసకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడానికి పనిచేస్తాయి. ఇది డయాబెటిస్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తుంది. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహ రోగులు దీనిని అనేక విధాలుగా తినవచ్చు. అత్యంత ప్రాచుర్యం పొందిన మార్గం దోసకాయ రసం. ఇది ఉదయం ఖాళీ కడుపుతో తాగడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దీనితో పాటు, దీనిని కూరగా కూడా తినవచ్చు, గ్రిల్ చేయవచ్చు లేదా సూప్‌లో చేర్చవచ్చు. అయితే, మీరు దానిని సమతుల్య పరిమాణంలో తీసుకోవాలి. మీకు ఏదైనా సమస్య ఉంటే ముందుగా వైద్యుడిని సంప్రదించి, ఆపై మీ ఆహారంలో చేర్చుకోండి.

## వేసవిలోనూ నాన్ వెజ్ ఫుడ్ లాగించేస్తున్నారా..

వేసవి కాలం అంటేనే తినే మరియు త్రాగే అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. తినడంలో, తాగడంలో కొద్ది పాటి నిర్లక్ష్యం కూడా మనకు డేంజరే. దాని పర్యవసానాలను కచ్చితంగా అనుభవించాల్సి ఉంటుంది. వేసవిలో చేపలు, చికెన్, మటన్ లేదా గుడ్లు తినాలా వద్దా అనే ప్రశ్న మాంసాహారుల మనస్సులలో కూడా తరచుగా తలెత్తుతుంది. ఏ కాలమైనా నాన్ వెజ్ లేకుండా ముద్ద దిగని వారు ఉంటారు. అయితే, అన్ని కాలాలు వేరు. ఒక్క ఎండాకాలం మాత్రం ఆరోగ్యం, ఆహారం పరంగా ఎంతో జాగ్రత్తగా మెలగాల్సిన సమయం. మండే ఎండల్లో మనం తీసుకునే ఆహారం వల్ల కూడా మనం డీహైడ్రేషన్ కు లోనవుతుంటాం. అయితే, మీకు నాన్ వెజ్ ఎంత ఇష్టమైనా కూడా వారానికి ఒకటి రెండు సార్లకే పరిమితం చేయాలని ఎక్కువగా తినేయడం వల్ల ఎన్నో సమస్యలు పుట్టుకొస్తాయని నిపుణుల చెప్తున్నారు. వేసవిలో మాంసం తినడం పూర్తిగా మానేయాలి లేదా అతిగా తినడం మానేయాలి. దీనికి కారణం మాంసాహారం అంటేనే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీంతో శరీరంలో వేడి పెరిగిపోతుంది. శరీరం వేడెక్కుతున్న కొద్దీ, మీకు ఎక్కువగా చెమట పట్టడం మొదలవుతుంది. ఇదే కాకుండా, చేపలు, చికెన్, మటన్ లేదా గుడ్లు భారీ ఆహారాలు, మీ కడుపులో ఉండే రసాయనాలు జీర్ణం కావడానికి సమయం పడుతుంది. దీని కారణంగా మీ జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. జీర్ణ ప్రక్రియ చెదిరిపోతే మీకు విరేచనాలు కూడా వచ్చే అవకాశం ఉంది. కడుపునొప్పి అతిసారం సమస్య కూడా రావచ్చు. పెళ్లిళ్లు, ఫంక్షన్లకు కూడా ఇదే సీజన్ కావడంతో కొందరు అక్కడి భోజనం వికటించి అనారోగ్యం పాలవుతుంటారు. ఒకవేళ తినాల్సి వచ్చినా దానికి తోడుగా మజ్జిగ, చలువ చేసే ద్రవ పదార్థాలు, మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు వంటివి బాగా తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఇవి మలబద్ధకాన్ని కలిగిస్తాయి.



# సినిమా






## ‘శారీ’ చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారు

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా ’శారీ’. ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. శారీ సినిమా ఏప్రిల్ 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది. హైదరాబాద్‌లో శారీ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ “-మనం ఎవరితోనైనా డైరెక్ట్ గా మాట్లాడినప్పుడు పెద్దగా వారితో కనెక్ట్ కాము. కానీ వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మాట్లాడుకున్నప్పుడు మనం వారిని నేరుగా చూడటం లేదు గనుక త్వరగా వారితో కలిసిపోతాం. మన వ్యక్తిగతమైన విషయాలు కూడా చెప్పేస్తుంటాం. శారీ సినిమా నేపథ్యమిదే. ప్రాథమికంగా చూస్తే ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. నేను ఈ చిత్రానికి మూల కథ రాశాను. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఒక రీల్ చూసి ఆమెను కాస్ట్ చేశాం. ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ సూపర్బ్ గా అనిపించింది. సత్య ట్రైన్డ్ యాక్టర్. తను బాగా నటించాడు. శారీ సినిమాలో మెసేజ్ ఉంటుందని చెప్పను గానీ ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్తపడతారు”అని అన్నారు. డైరెక్టర్ గిరి కృష్ణకమల్ మాట్లాడుతూ “ఈ సినిమాకు నాకు ఇద్దరు గొప్ప యాక్టర్స్ సత్య యాదు, ఆరాధ్య రూపంలో దొరికారు. ఆరాధ్య దేవి ఎలా నటిస్తుందో నాకు తెలియదు. ఆమె రీల్స్ మాత్రమే చూశాను. కానీ అద్భుతంగా నటించింది. సత్య యాదు కొన్ని సీన్స్‌లో ఎదుట ఏ యాక్టర్ లేకుండా తనకు తాను పర్‌ఫార్మ్ చేయాల్సివచ్చేది.

## అందరు సెలబ్రిటీలు చేస్తున్నారు.. తప్పేంటనుకున్నా..! క్షమించండి..



బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినవారిలో యూట్యూబర్ల నుంచి సినిమా స్టార్ల వరకు చాలామంది ఉన్నారు. అయితే వీరిలో కొంతమందికి ఈ యాప్స్ గురించి కనీస అవగాహన లేదు. నిమిషానికి లక్షలు ఇస్తున్నారనగానే ముందూవెనకా ఆలోచించకుండా ప్రమోషన్స్ చేశారు. ఇప్పుడేమో కేసు లో ఇరుక్కుని బాధపడుతున్నారు. ఆ జాబితాలో హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఉంది. అవగాహన లేకపోవడం వల్లే సదరు యాప్స్‌ను ప్రమోట్ చేశామని అంగీకరించింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులకు క్షమాపణలు తెలియజేసింది. నేను తెలిసి ప్రమోషన్స్ చేయలేదు. అందరు సెలబ్రిటీలు చేస్తున్నారు.. కాబట్టి అందులో తప్పేం లేదనుకున్నాను. కానీ ఇకమీదట జాగ్రత్తగా ఉంటాను. బాధ్యతగా మసులుకుంటాను అని పోస్ట్ పెట్టింది.
అదే సమయంలో మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయడాన్ని తప్పు పట్టింది. ప్రభుత్వ ఆస్తులపై బెట్టింగ్ యాప్స్‌ను ఇలా యథేచ్ఛగా ప్రమోట్ చేస్తున్నారు. అలాంటప్పుడు అది చట్టరీత్యా నేరమని మాకెలా తెలుస్తుంది? అని ప్రశ్నించింది. ఇది చూసిన కొందరు నెటిజన్లు.. ఆమె తెలియక చేశానని చెప్పాక నిందించడం సరి కాదని భావిస్తున్నారు. మరికొందరేమో.. లక్షల మంది అభిమానులున్నప్పుడు ఏ చిన్న పోస్ట్ పెట్టాలన్నా దాని దుష్ప్రభావాలను ముందుగానే బేరీజు వేసుకోవాలి అని సూచిస్తున్నారు. మల్లేశం సినిమాతో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు కథానాయికగా పరిచయమైంది అనన్య నాగళ్ల. ప్లే బ్యాక్, వకీల్ సాబ్, మాస్ట్రో, మళ్లీ పెళ్లి వంటి పలు సినిమాలు చేసింది. గతేడాది.. తంత్ర, డార్లింగ్, పొట్టేల్, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ సినిమాలతో మెప్పించింది.





## చిన్న సినిమాల హడావిడి

గత వారం కోర్ట్ రూపంలో ఒక చిన్న సినిమాకు పెద్ద విజయం దక్కడం చూసి బాక్సాఫీస్ హ్యాపీగా ఉంది. ఎంత నిర్మాత నాని అయినప్పటికీ కంటెంట్ లేకపోతే ప్రేక్షకులు నిర్మొహమాటంగా తిరస్కరించే ట్రెండ్‌లో ఎక్కువ శాతం కొత్తవాళ్లు నటించిన సీరియస్ డ్రామాకు వారం తిరక్కుండానే ముప్పై కోట్ల వసూళ్లు దాటడం చిన్న విషయం కాదు. ఈ నేపథ్యంలో రేపు మార్చి 21 ఏకంగా ఏడుకి పైగా చిన్న చిత్రాలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. కమెడియన్ సప్తగిరి ‘పెళ్లి కాని ప్రసాద్’కి ప్రమోషన్లు బాగానే జరిగాయి. కంటెంట్ మీద నమ్మకంతో ఇవాళ హైదరాబాద్ లో మూడు ప్రీమియర్లు వేస్తున్నారు. ఈ మధ్య కనిపించడం తగ్గించిన ఆది సాయికుమార్ ‘షణ్ముఖ’గా వస్తున్నాడు. ఫాంటసీ థ్రిల్లర్ గా రూపొందిన ఈ మూవీకి పెద్దగా పబ్లిసిటీ చేస్తున్న దాఖలాలు లేవు. దర్శక నిర్మాతలు మాత్రం హిట్టు పట్ల ధీమాగా ఉన్నారు. కోర్ట్ తో పేరు తెచ్చుకున్న హర్ష్ రోషన్ ఒక ప్రధాన పాత్ర పోషించిన ‘టుక్ టుక్’ ఏదో వెరైటీ కాన్సెప్ట్ తో రూపొందింది. టాక్ బాగుంటే జనాన్ని ఆశించవచ్చు. విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ‘అనగనగా ఆస్ట్రేలియా’ రేపే వస్తోంది. క్రైమ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన మరో రెండు చిత్రాలు ఆర్టిస్ట్, ది సస్పెక్ట్ బరిలో ఉన్నాయి. వెరైటీ టైటిల్ పెట్టుకున్న బాలీవుడ్ డబ్బింగ్ ‘కిస్ కిస్ కిసిక్’కి హడావిడి చేస్తున్నారు. ఇవి కాకుండా రెండు రీ రిలీజులు వస్తున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ‘ఎవడే సుబ్రమణ్యం’కు మరోసారి ఆదరణ దక్కుతుందనే నమ్మకం వైజయంతి మూవీస్ టీమ్ లో ఉంది. రెండేళ్లు తిరక్కుండానే తీసుకొస్తున్నా ‘సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్’ బుకింగ్స్ ఆశ్చర్యకరంగా ఉన్నాయి. అడ్వాన్స్‌లోనే కోటి రూపాయలు గ్రాస్ దాటడం రికార్డే. వీటితో పాటు కోర్ట్ రెండో వారంలోనూ స్ట్రాంగ్ గా కొనసాగనుంది. చాలా సెంటర్లలో సెకండ్

# హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ

**బెంగళూరు:** కర్ణాటక అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన చేపట్టారు. అసెంబ్లీలో సీడీలను ప్రదర్శించారు. నేతల హనీట్రాప్ వెనుక ఉన్నది ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాలు చేశారు. నిజనిజాలు ప్రజలకు తెలియని పట్టుబట్టారు. మంత్రులు రాజన్న , సతీష్ జర్కిహొలి తమపై హనీట్రాప్ కుట్ర జరిగిందని అసెంబ్లీలో గురువారం(మార్చి 20) ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. మరోవైపు కాంట్రాక్ట్‌ల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సభలో బీజేపీ ఎమ్మెల్యేలు తమ ఆందోళనను కొనసాగించారు. బిల్లు ప్రతులను అసెంబ్లీలో చింపేశారు. దీంతో పరిస్థితిని అదుపు చేయడానికి స్పీకర్ మార్షల్స్‌ను రప్పించారు. విపక్షాల నిరసనల మధ్యే ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై సీఎం సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హనీట్రాప్ బాధితుల్లో అన్ని పార్టీల నేతలు ఉన్నారని, ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి కమిటీతో దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చినప్పటికి సభలో ఆందోళన చేయడం దారుణమన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు ముఖ్యమంత్రి.



### సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు శాలరీ డబుల్!

హనీ ట్రాప్ అంశం ఓవైపు కర్ణాటక అసెంబ్లీని కుదిపేస్తున్న వేళ.. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఈరోజు(శుక్రవారం) ఓ కీలక బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం, ఎమ్మెల్యేల శాలరీని వంద శాతం హైక్ చేసే బిల్లుకు ఆమోద ముద్ర వేసింది. ఇందుకోసం రూ. 10 కోట్లు అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. తాజా శాలరీ హైక్ బిల్లు ఆమోదంతో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల జీతం భారీగా పెరగనుంది.

ప్రస్తుతం కర్ణాటక సీఎం జీతం రూ. 75 వేలు ఉండగా, అది ఇప్పుడు రూ. 1 లక్షా యాభై వేలకు చేరనుంది. ఇక మంత్రుల జీతం 108 శాతం హైక్ తో రూ. 60 వేల నుంచి లక్షా పాతికవేలకు చేరింది. ఇక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల జీతం రూ. 40 వేల నుంచి రూ. 80 వేలకు చేరనుంది. ఇక వీరందరికీ వచ్చే పెన్షన్ కూడా పెరగనుంది. రూ. 50 వేల నుంచి రూ. 75 వేలకు వీరికి పెన్షన్ లభించనుంది. దీనిపై కర్ణాటక హోంమంత్రి జీ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. శాలరీ వంద శాతం హైక్ చేయడాన్ని సమర్థించారు. సామాన్యుడు ఎలా ఇబ్బందులు పడతాడో చట్ట సభల్లో ఉన్న తాము కూడా అలానే ఇబ్బందులు పడతామనే విషయం గ్రహించాలన్నారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్దరామయ్య తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు పరమేశ్వరన్.

### 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్.. ఎత్తుకొని బయటకు తరలించిన మార్షల్స్

కర్ణాటక అసెంబ్లీలో రచ్చ జరిగింది. ఈ నేపథ్యంలో సభకు అంతరాయం కలిగించిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. వారు సభ నుంచి వెళ్లకపోవడంతో మార్షల్స్‌తో బలవంతంగా బయటకు పంపించారు. శుక్రవారం కర్ణాటక అసెంబ్లీని రెండు అంశాలు కుదిపేశాయి. కాంట్రాక్టు పనుల్లో ముస్లింలతో పాటు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును సభలో ప్రవేశపెట్టారు. బీజేపీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించడంతో సభలో గందరగోళం చెలరేగింది. కాగా, తనపై హనీ ట్రాప్ జరిగిందని సహకార శాఖ మంత్రి కెఎన్ రాజన్న అసెంబ్లీలో ఆరోపించారు. కేంద్ర ప్రముఖులతో సహా 48 మంది వరకు రాజకీయ నేతలు హనీ ట్రాప్ బాధితులుగా ఉన్నారని అన్నారు. అయితే బ్లాక్‌మెయిల్, బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిగా ఆరోపించారు. ఆధారాలు సూచించే సీడీలను చూపుతూ వెల్‌లోకి దూసుకెళ్లారు. వీటిపై దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. అయితే నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించినట్లుగా బీజేపీ ఎమ్మెల్యేలు పొరపాటుపడ్డారు. వెల్ వద్ద నిరసన చేస్తున్న వారు ఆ బిల్లు ప్రతులను చించివేశారు. స్పీకర్ యూటీ ఖాదర్ కుర్చీపైకి కాగితాలు విసిరేయడంతో సభలో గందరగోళం తలెత్తింది. కాగా, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. న్యాయ శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ ఆమోదించింది. అయితే సస్పెండైన 18 మంది బీజేపీ సభ్యులు సభ నుంచి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ సహాయంతో వారిని బలవతంగా ఎత్తుకొని బయటకు తరలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్‌ని ఏరేస్తాం

**న్యూఢిల్లీ:** అంతర్గత భద్రత పటిష్టతకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో తీవ్రవాదం, దేశంలో నక్సలిజంతో ఎదురవుతున్న సవాళ్లు, మాదకద్రవ్యాల బెడద, ఈశాన్య ప్రాంతంలోని సమస్యలపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో శుక్రవారంనాడు జరిగిన చర్చకు అమిత్‌షా సమాధానమిచ్చారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుందని చెప్పారు. 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశాన్ని నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పించడాన్ని తాము ఒక బాధ్యతగా తీసుకున్నామని చెప్పారు. నక్సలిజం ఒక రాజకీయ సమస్య మాత్రమేనని భావించే వారిని చూస్తే తనకు జాలి కలుగుతుందన్నారు.

"2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు గత ప్రభుత్వం నుంచి సంక్రమించిన అనేక సమస్యలు దేశాభివృద్ధికి అవరోధాలుగా నిలిచాయి. దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు. వీటిలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, లెఫ్టిస్ట్ ఇన్‌సర్జెన్సీ, ఈశాన్య ప్రాంతంలో చొరబాట్లు వంటివి ఉన్నాయి. ఈ మూడు అంశాలతో 92,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఈ మూడింటి బెడద నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది" అని అమిత్‌షా అన్నారు. సరిహద్దులతో పాటు దేశ అంతర్గత భద్రతను పరిరక్షించేందుకు వేలాది మంది రాష్ట్ర పోలీసులు, కేంద్ర పారామిలటరీ జవాన్లు ఆత్మబలిదానాలు చేశారని, వారి సేవలు మరువలేనివని చెప్పారు.



### 370 అధికరణ రద్దు తర్వాత..

జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను కేంద్రం రద్దు చేసిన తర్వాత ఉగ్రవాదంతో యువకుల ప్రమేయం దాదాపు కనుమరుగైందని చెప్పారు. పదేళ్ల క్రితం టెర్రరిస్టులు మరణిస్తే వారిని కీర్తిస్తూ అంత్యక్రియల ఊరేగింపులు జరిగేవని, ఇప్పుడు టెర్రరిస్టులు హతమైతే వారిని అక్కడికక్కడే పూడ్చిపెడుతున్నారని వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అనుభవిస్తూ వచ్చిన టెర్రరిస్టుల బంధువులను ఉద్యోగాల నుంచి తొలగించి గట్టి సందేశం ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, థియేటర్ల తెరిచి ఉంటున్నాయని, పెట్టుబడులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరిగిందని చెప్పారు. ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతానికి పైగా తగ్గాయని అమిత్‌షా చెప్పారు. జి-20 సదస్సు, ముహర్రం ఊరేగింపు జరిగినట్టు వివరించారు. 2019 నుంచి 2024 వరకూ జమ్మూకశ్మీర్‌లో 40,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, 1.51 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించామని, ప్రోత్సాహకరమైన పారిశ్రామిక విధానంతో రూ.12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రూ.1.1 లక్షల కోట్లు విలువచేసే ఎంఓయూలపై సంతాకలు జరిగాయని అమిత్‌షా వివరించారు.

# అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి

**న్యూఢిల్లీ:** కులగణన డిమాండ్‌ను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్, విద్యావేత్త సుఖ్‌దేవ్ థోరట్‌తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. "ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్‌తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి



పోరాడాలని రాహుల్ అన్నారు.

### రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ ఆశ్రితపక్షపాతం, ఫ్యూడల్ మనస్తత్వాన్ని చాటుతోందని ఆ పార్టీ నేత సీఆర్ కేశవన్ అన్నారు. ప్రజాజీవితంలో కఠోర శ్రమతో ఎంతో పేరు తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతలను నిరంతరం అవమానపరచే చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు.

## 'ఇదేమీ చెత్త బుట్ట కాదు.. మాకెందుకు ఆ జడ్జి?'

**న్యూఢిల్లీ:** భారీ అవినీతి ఆరోపణలతో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై సదరు హైకోర్టు బార్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒక హైకోర్టులో అవినీతిని చేసిన జడ్జిని తమకెందుకు బదిలీ చేస్తున్నారంటూ ప్రశ్నించింది. అలహాబాద్ హైకోర్టుకు యశ్వంత్ వర్మను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాసింది అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్. 'సుప్రీంకోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయం చాలా సీరియస్ అంశం. అలహాబాద్ హైకోర్టు ఏమైనా చెత్త బుట్టా.. ప్రస్తుతం యశ్వంత్ వర్మ అంశం చాలా తీవ్రమైనది. ప్రస్తుత పరిస్థితిపై విచారణ జరగాలి. అసలే అలహాబాద్ హైకోర్టుకు జడ్జిలు తక్కువగా ఉన్నారు. చాలా ఏళ్ల నుంచి అలహాలబాద్ హైకోర్టులో జడ్జిల కొరత తీవ్రంగా ఉంది. ఆ తరుణంలో అవినీతి మరకలు అంటుకున్న యశ్వంత్ సిన్హా మాకెందుకు? అంటూ సీజేఐకి రాసిన లేఖలో పేర్కొంది.



### రూ. 15 కోట్లు పైమాటే..?

అయితే అగ్ని ప్రమాదంతో బయటపడిన జస్టిస్ యశ్వంత్ వర్మ కరెన్సీ కట్ల వ్యవహారం ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ నోట్ల కట్టలు విలువ ఎంత ఉంటుందని ఇప్పటివరకూ అధికారంగా ప్రకటించకపోయినా, వాటి విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని తెలుస్తోంది. నిజంగా ఒకవేళ ఆ నోట్ల కట్టల విలువ భారీ స్థాయిలో ఉంటే జడ్జి యశ్వంత్ వర్మ చిక్కుల్లో పడినట్లే. ఈ అంశంపై సీజఫై సంజీవ్ ఖన్నా తీవ్రంగా దృష్టి సారించినట్లు సమాచారం. మార్చి 14వ తేదీన జస్టిస్ వర్మ ఇంట్లో లేని సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మంటలను ఆర్పడానికి వచ్చిన అగ్ని మాపక సిబ్బంది నోట్ల కట్టలు కనిపించాయి. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలపడంతో సీజ్ చేసి ఉన్నతాధికారులకు అందించారు. ఈ వ్యహహారం కాస్తా ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జిగా పని చేసిన అనుభవం ఉన్న యశ్వంత్ వర్మ.. బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు. తాజాగా నోట్ల కట్టల వ్యవహారం బయటపడటంతో వర్మ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటివరకూ యశ్వంత్ వర్మ స్పందించకపోవడంతో ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు మరింత బలం చేకూర్చున్నట్లే అవుతుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.


## త్రిపురలో భాషా వివాదం.. రోమన్ స్క్రిప్ట్ కోసం విద్యార్థులు డిమాండ్




**అగర్తలా:** ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో భాషా వివాదం చెలరేగింది. ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్‌బోరోక్‌కు రోమన్ లిపిని ఆమోదించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రారంభమైన తొలి రోజున రాజధాని అగర్తలాలో ట్విప్రా స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భారీగా నిరసన చేపట్టారు. అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రానికి వెళ్లే ముఖ్య రహదారులను బ్లాక్ చేశారు. దశాబ్దాల నాటి తమ డిమాండ్‌ను నెరవేర్చాలని గిరిజన విద్యార్థుల సంస్థ టీఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. కాగా, వందలాది మంది టీఎస్ఎఫ్, యూత్ టిప్రా ఫెడరేషన్ (వైటీఎఫ్) కార్యకర్తలు రహదారుల్లోని కీలక కూడళ్ల వద్ద గుమిగూడారు. కోక్‌బోరోక్‌కు రోమన్ స్క్రిప్ట్‌ను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ మేరకు ఫ్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు అధికారిక రికార్డులు, విద్యలో ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నేత డిమాండ్ చేశారు. స్థానికంగా పెద్దదైన గిరిజన వర్గానికి చెందిన ఈ లిపి ప్రాధాన్యతను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాగా, విద్యార్థుల నిరసన వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అసెంబ్లీకి వెళ్లేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు నిరసన విరమించాలని పోలీసులు, భద్రతా సిబ్బంది సూచించారు. లేకపోతే చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. అయితే తమ డిమాండ్ కోసం నిరసనను ఉధృతం చేస్తామని గిరిజన విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి.

## ఆ తీర్పు ముమ్మాటికీ తప్పే! సుప్రీం కోర్టుకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ:** అలహాబాద్ హైకోర్టు జడ్జి రామ్ మనోహర్ మిశ్రా ఇచ్చిన తీర్పు ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు దారి తీసింది. మహిళలను అభ్యంతకరంగా తాకడం లైంగిక దాడి కిందని రాదంటూ ఓ మైనర్ బాలిక కేసులో ఆయన తీర్పు ఇవ్వడం తెలిసిందే. అయితే తీర్పు సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా ఉన్నాయని అంటున్నారు కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి. అలహాబాద్ హైకోర్టు తీర్పు సమ్మతం కాదన్న మంత్రి అన్నపూర్ణ.. దానిని పరిశీలించాలని సుప్రీం కోర్టును కోరారు. అలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు.



### అసలేం జరిగిందంటే..?

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన మైనర్ కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్‌లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆ యువకులు అమ్మాయిపై అత్యాచారానికి యత్నించారు. ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. బాలిక అరుపులు విని అటుగా వెళుతున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.